


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

గురువారం, 25 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 47 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు

## ఎపి అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం

### యాక్ట్‌పై చర్చించిన సభ

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు లాక్కునే స్థితి**

**టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది..**

**దీనిని రద్దు చేయాలన్న నిర్ణయం తీసుకున్నాం**

**అసెంబ్లీలో చట్ట రద్దుపై సిఎం చంద్రబాబు**



అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): వైసీపీ తీసుకొచ్చిన ల్యాండిటైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ రద్దు ప్రతిపాదనను రెవెన్యూపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ సభలోప్రవేశ పెట్టారు. దీనిపై మాట్లాడిన మంత్రి... భూమితో ప్రజలకు ఉండే అనుబంధాన్ని దూరం చేసేందుకు నియంత తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. ఐదేళ్లుగా చేసిన ఎన్నో ప్రభుత్వ భూములు దోచుకున్న వైసీపీ నేతలు, తర్వాత అధికారంలోకి వస్తే ప్రైవేటు భూములుకూడా లాక్కునేందుకు ఈ చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ బిల్లు మాట్లాడిన సీఎం చంద్రబాబు' ఇది భయంకరమైన చట్టం. ఏమాత్రం ఆలోచించకుండా చట్టాన్ని తీసుకురావడంతో చాలా సమస్యలు వచ్చాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే.. పౌరుల ఆస్తి హక్కులు మింగేసే వాళ్లు. ఇప్పటికే చాలా వరకు భూ వివాదాలు పెరిగిపోయాయి. నేను కుప్పంలో మిగతా 2లో..



# దారుణమైన ఆరోపణలు

**బడ్జెట్‌లో అన్నిరాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం**

**గతంలో కాంగ్రెస్‌కూడా బడ్జెట్ ప్రసంగంలో ఇలాగేచేసింది**

**రాజ్యసభలో విపక్షాల విమర్శలపై నిర్మల కౌంటర్**

**బడ్జెట్ తీరుపై విపక్షాల నిరసన**

న్యూఢిల్లీ,జూలై24(సూర్య వాస్తవం): కేంద్ర బడ్జెట్ వివక్షాపూరితంగా ఉందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. వివక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారంనాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మిగతా 2లో..

## తల్లికి వందనం అందరికి వర్తింపు

**ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): ప్రభుత్వ-ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపచేస్తామని ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. బుధవారం జరిగిన శాసనమండలిలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేశ్ సమాధానాలిచ్చారు. 'తల్లికి వందనం' పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 'తల్లికి వందనం' ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ ఈ పథకాన్ని

మిగతా 2లో..

## 700కోట్ల అవినీతి

**టీడీఆర్ బాండ్లలో భారీ కుంభకోణం**

**తణుకులోనే 700కోట్ల అవినీతి**

**రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ**

అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): టీడీఆర్ బాండ్లకు సంబంధించి ఒక్క తణుకులోనే రూ.700 కోట్ల మేర అవినీతి జరిగిందని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. రాష్ట్రంలో తణుకు, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందన్నారు. 'టౌన్ ప్లానింగ్ విషయంలో 2014-19 మధ్య

మిగతా 2లో..

## రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై మరో కీలక నిర్ణయం

**నిలిచిపోయిన నిర్మాణాలపై టెక్నికల్ కమిటీ ఏర్పాటు**

అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలో నిలిచిపోయిన నిర్మాణాల స్థితిగతులపై సాంకేతిక నిపుణులతో కమిటీని నియమించింది.. వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది.. ప్రజారోగ్యశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఛైర్మన్ గా సాంకేతిక కమిటీని నియమించింది.. కమిటీలో సభ్యులుగా రహదారులు భవనాలు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ సీపీడీసీఎల్, ఏపీ సీఆర్డీఏ, ఏడీసీ సంస్థలకు చెందిన చీఫ్ ఇంజనీర్లు ఉన్నారు.. ఇక, మిగతా 2లో..



## సర్పంచ్ సంతకం ఫోర్జరీ

**నిధులు స్వాహాపై విచారణ**

**ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్**

అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): నెల్లూరు జిల్లా ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి సంతకాన్ని ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులు స్వాహా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా సర్పంచ్‌ను కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అతని అనుచరులు తన సంతకాలు ఫోర్జరీ చేసి

మిగతా 2లో..

# మద్యం నిషేధం పేరుతో రాష్ట్రాన్ని దోచేశారు

**సొంత బ్రాండ్లతో వైకాపా నేతల దోపిడీ**

**మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ**

**లోతైన విచారణ తర్వాత ఇడికి సిఫార్సు**

**అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై శ్వేతపత్రం విడుదల**

**నేరస్థుల పాలనతో పాలన భ్రష్టుపట్టిందన్న సిఎం**

**లిక్కర్ స్కామ్ కారకులను వదిలిపెట్టొద్దు**

**అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లోతైన విచారణ తర్వాత అవసరమైతే ఈ అంశాన్ని ఈడీకి సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖపై బుధవారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయమవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగురాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం మిగతా 2లో..

## ఎపిలో అరాచాక పాలనకు నిరసనగా జగన్ ధర్నా

**మద్దతు ఇచ్చిన ఇండియా కూటమి పార్టీలు**

**ధర్నాలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్**

**మద్దతు ఇచ్చిన పార్టీలకు జగన్ కృతజ్ఞతలు**



న్యూఢిల్లీ,జూలై24(సూర్య వాస్తవం): ఏపీలో అరాచకాలు జరుగుతున్నాయంటూ..అందుకు నిరసనగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆందోళనకు దిగారు. జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్, వీడియో ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. వైసీపీ ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మద్దతు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ సంజయ్ రౌత్ కూడా వైసీపీ ధర్నాకు మద్దతు పలికారు. మిగతా 2లో..

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వలక్ష్యం

**అధికారుల పనితీరు అలాగే ఉండాలి**

**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం**



అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని మంత్రులు, హెచ్‌వోడీలు, కార్యదర్శులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో 12 లక్షల మంది దుర్భరమైన పేదరికంలో ఉన్నట్టు సమావేశంలో పేర్కొన్నారు. వారందరినీ దాని నుంచి బయటపడేసేలా అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి నిధులు రాబట్టే అంశాలపై సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలతో ఆయన మిగతా 2లో..

## అసెంబ్లీని వదిలి ధర్నాలు చేయడమా!!

**జగన్ హయాం అరాచకాలపైనా ఎగ్జిబిషన్ పెట్టాలి**

**హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా**

అమరావతి,జూలై24(సూర్య వాస్తవం): ఢిల్లీలో జగన్ చేపట్టిన ధర్నాపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీకి ఎగ్గొట్టాలనే ధర్నాలు చేస్తున్నారన్నారు. ఢిల్లీ వెళ్ళి తుగ్లక్ రెడ్డి ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రతిపక్ష సభ్యుడుగా

మిగతా 2లో..

## ఆదాయా పెరిగినా అభివృద్ధి శూన్యం

**బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు**



న్యూఢిల్లీ,జూలై24 : కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను,అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప- దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బ్జడెట్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చుటానికి నిర్దిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవ టానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. మిగతా 3లో..

## వైసిపికి మాజీ ఎమ్మెల్యే షాక్

**రాజీనామా చేసిన కిలారి రోశయ్య**

గుంటూరు,జూలై24(సూర్య వాస్తవం): గుంటూరు జిల్లాలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య రాజీనామా చేశారు. గుంటూరులో తన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వైసిపిపై రోశయ్య తీవ్ర విమర్శలు చేశారు.వైసిపి కొందరు వ్యక్తుల చేతుల్లోనే నడుస్తోంది. కష్టపడిన వారికి పార్టీలో

మిగతా 2లో..

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వలక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

సమావేశమయ్యారు.ప్రభుత్వ సమీక్షలన్నీ నిర్దేశిత సమయంలోగానే పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు వినూత్న ఆలోచనలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో



పెట్టుకుని పరిపాలనపై ఫోకస్ పెట్టాలన్న చంద్రబాబు.. కేంద్ర నుంచి తెచ్చే ఏ ఒక్క రూపాయిని వదలకుండా పూర్తి స్థాయిలో కేంద్ర పథకాలను అధ్యయనం చేయాలని వెల్లడించారు. మూస ధోరణిలో కాకుండా వినూత్నంగా ఆలోచన చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా అధికారులకు తన వైపు నుంచి 100 శాతం మద్దతు ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అధికారులకు వీలైనంత వరకు హ్యాండ్ హోల్డింగ్ అందిస్తామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తానూ కఠినంగా ఉంటానని తెలిపారు. గంటల తరబడి సమీక్షలకు తాను స్వస్తి పలికానని, అధికారులు కూడా రిజల్ట్ ఒరియేంటెడ్ పద్ధతిలో సమీక్షలు చేపట్టాలని సూచించారు.

## రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై మరో కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

విజిలెన్స్ ఎన్ ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ నుంచి ప్రతినిధిని కూడా కమిటీలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. రాజధాని ప్రాంతంలో చేపట్టి వేర్వేరు నిర్మాణాలను పరిశీలించాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. నిలిచిపోయిన నిర్మాణ పనులు ఎక్కడి నుంచి ప్రారంభించాలన్న అంశంపై సూచనలు చేయాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు ఇచ్చింది.. దీంతో.. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి. వివిధ నిర్మాణాల పటిష్టత.. స్థితిగతులను తెలుసుకుని.. ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది సాంకేతిక కమిటీ.. రాజధాని అమరావతిలో రహదారుల విధ్వంసం, పైపులైన్లు తదితర అంశాలను కూడా సాంకేతిక కమిటీ పరిశీలించనుంది. కాగా, గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అమరావతిలో నిర్మాణాలు జరిగాయి.. అయితే, వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఆ నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిపివేశారు.. మరోవైపు.. మూడు రాజధానులపై నిర్ణయం తీసుకుంది వైఎస్ జగన్ సర్కార్.. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని అందుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత.. మళ్లీ అమరావతి రాజధానిలో నిర్మాణలపై ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి.. ఆయా కట్టడాలను సీఎం చంద్రబాబు పరిశీలించిన విషయం విదితమే. మరోవైపు.. తాజాగా కేంద్ర బ్జడెట్‌లో ఏపీ రాజధాని కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో.. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలన్న పట్టుదలతో ముందుకు సాగుతోంది ఏపీ సర్కార్.



# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు



మొదటిపేజీ తరువాయి..

ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఐదేళ్లలో అంతటి దారుణాలు చేశారు. 22ఏ ప్రకారం ఎవరిదైనా భూమిని ప్రభుత్వ భూమిగా మార్చేస్తారు. తర్వాత సెటిల్ మెంట్ చేస్తారు. ఒక వేళ భూ యజమానులు వీళ్ల ఒప్పందాలకు అంగీకరిస్తే దాన్ని ప్రైవేటు భూములుగా మార్చేస్తారు. సెంటిమెంట్‌గా వస్తున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇస్తారు. అలాంటి భూములపై సీఎం ఫొటో వేయడం దుర్మార్గం. ప్రజల్లో ఆవేశం ఉన్నా ఏం చేయలేకపోయారు. భూ సర్వేపేరుతో డబ్బులు ఖర్చు పెట్టి వివాదాలు పెంచారు. వీటన్నింటిపై పూర్తిగా స్టడీ చేసిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటాం అన్నారు. అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై నిరసన తెలియజేస్తే కనీసం పునరాలోచిస్తామన్న మాట కూడా మాట్లాడలేదు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తులు లాగేసే పరిస్థితి ఉంది. భూవివాదంలో 533 సివిల్ కోర్టు అధికారాలను సెక్షన్ 37 నిషేధిస్తుంది. అంటే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది వెళ్లగలుగుతారు. ఈ కొత్త చట్టం ప్రకారం ఏ వ్యక్తినైనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చు. అంటే వాళ్ల గుమస్తాలను ఇందులో పెడితే ప్రజల జాతకాలు రాస్తారు. ఎవరైనా ఈ భూమి నాది అని పెడితే ట్రైబ్యునల్‌కు వెళ్లిపోతుంది వివాదం. అంటే వివాదాలు పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు లాగేయడానికి చేసిన ప్రయత్నం చేసిదన్నారు. ఈ చట్టంలో ఉన్న చెప్పిన కొన్ని సెక్షన్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 512 ను రహస్యంగా దాచి పెట్టారు. అందుకే నేను పవన్ అన్ని సభల్లో చెప్పాం. ప్రజలు నమ్మారు. ఈచట్టం అమల్లోకి వస్తే ఆస్తులకు రక్షణ ఉండదనే ప్రజలు నమ్మారు. విదేశాల్లో ఉన్న వారి భూములు ఇక్కడ ఉన్నాయి. వాళ్లు రికార్డులు చెక్ చేసుకోకపోతే... వారి భూములు కూడా ప్రభుత్వ భూమలుగా మారిపోతాయి. అందుకే మేము ఇచ్చిన హామీ మేరకు మొదటి ఐదు సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై పెట్టాం

. ఇప్పుడు సభల్లో ఆమోదించుకున్నాం. ' అని చంద్రబాబు సభలో తెలియజేశారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆలోచన లేకుండా గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది అని విమర్శించారు. న్యాయవాదులు గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగిపోయాయి.. గత ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి.. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది.. ప్రభుత్వం ఒప్పుకుంటే మళ్లీ ప్రైవేటు భూమిగా మార్చేస్తారు.. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది.. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోంది.. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తాం రాజముద్ర వేస్తాం.. సీఎం బొమ్మ వేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారు.. భూ సర్వే ద్వారా వివాదాలు పెరిగాయి అందుకే హోల్డ్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉంది అని చంద్రబాబు అన్నారు. ఎంత మంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారు.. గత చట్టం వల్ల ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది ల్యాండ్ ట్రిబ్యూనల్ కు వెళ్లిపోతుంది.. తద్వారా ప్రైవేటు ఆస్తులు లాగేయాలని చూసారు.. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్దంగా ఉంది.. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్లు రాజ్యాంగ విరుద్దంగా ఉందన్నారు. ఈ చట్టానికి సంభందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారు.. మేం వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నాం.. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే 2 ఏళ్లలోపు గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారు.. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళం పాడాలి అని కోరుతున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అసెంబ్లీని వదిలి ధర్నాలు చేయడమా!!

మొదటిపేజీ తరువాయి..

హుందాగా వ్యవహరించాలని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. జగన్ ఢిల్లీలో ఫొటో ఎగ్జిబిషన్ పెట్టారని.. అందులో వైసీపీ హయాంలో జరిగినవి ఉన్నాయేమో చూసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో జరిగిన ఘటనలు ఢిల్లీలో ఫొటో ఎగ్జిబిషన్ పెట్టాలి కదా జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో తమరు చేసిన ఘటనలు ఎగ్జిబిషన్ పెడితే ఢిల్లీ సగం సరిపోదంటూ హోంమంత్రి అనిత విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వైసీపీ అధినేత జగన్ ఢిల్లీలో ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాతో పాటు దాడులకు సంబంధించిన ఫోటోలు, వీడియోలతో ఫొటో గ్యాలరీ కూడా ప్రదర్శించారు.

## వైసిపికి మాజీ ఎమ్మెల్యే షాక్

మొదటిపేజీ తరువాయి..

గుర్తింపు ఉండదు. ఉమ్మారెడ్డి అనుభవాన్ని వినియోగించుకోలేదు. మండలిలో ప్రతిపక్ష నేత విషయంలో కనీసం చర్చించలేదు. మండలిలో చైర్మన్ అన్నారు.. ప్రతిపక్ష నేతగా కూడాఉమ్మారెడ్డికి అవకాశం ఇవ్వలేదు. గుంటూరు నుంచి ఎంపీ అభ్యర్థిగా నన్ను నిలబెట్టారు. కొందరు మానసికంగా కుంగదీశారు. ఎన్నికల తర్వాత కూడా వారి ఇష్టాలతోనే పార్టీని నడుపుతున్నారు. వైసిపిలో నేను కొనసాగలేను అని రోశయ్య స్పష్టం చేశారు.



# మద్యం నిషేధం పేరుతో రాష్ట్రాన్ని దోచేశారు

మొదటిపేజీ తరువాయి..

అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగి పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేం దుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీఅడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి‘అని చంద్రబాబు సూచించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్‌శాఖలో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున బుధవారం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఎక్సైజ్‌శాఖపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్లలో చూశామని అన్నారు. కొంతమంది అవసరాలకు తప్పుచేస్తారు. కొంతమంది అత్యాశతో చేస్తారు. కొంతమంది డబ్బుల ఉన్మాదంతో తప్పు



చేస్తారని, దీనివల్లే వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలని అన్నారు. పరిపాలన ప్రజల కోసం చేయాలని , సంక్షేమం, అభివృద్ధి బేరీజు వేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో మద్యం నిషేధిస్తామని హామీ ఇస్తునే విక్రయాలను విపరీతంగా పెంచారని ఆరోపించారు. క్వాలిటీ లేని మద్యం విక్రయించి కోట్లు దండుకున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. 64 శాతం నేరాల శాతం పెరిగిందన్నారు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారని , లోకల్ బ్రాండ్ల కంపెనీలు విపరీతంగా పెంచారని ఆరోపించారు. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో లిక్కర్ అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. శ్వేతపత్రంలో చెప్పినదానికంటే ఎక్కువ అక్రమాలు జరిగాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు 18వేల కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు పవన్ కళ్యాణ్. కేంద్ర బ్జడెట్ లో 15వేల కోట్లు వస్తేనే సంతోషించాం కానీ, 18వేల కోట్లు ఖజానాకు వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. లిక్కర్ స్కాంకు కారకులైన ప్రతి ఒక్కరిని శిక్షించాలని సీఎంను కోరారు. తప్పులు చేసినవారిని వదిలేస్తే మనకు మాట్లాడే నైతిక హక్కు ఉండదని అన్నారు. 20వేలు లంచం తీసుకుంటున్న సామాన్య ఉద్యోగిని శిక్షించగలుగుతున్న మనం.. ఇంత భారీ స్కాంకు పాల్పడ్డవారిని వదిలిపెట్టొద్దని అన్నారు.పెద్దోళ్ళు తప్పు చేస్తే శిక్షలుండవా అని సామాన్యుడు ఫీల్ అవ్వకూడదని అన్నారు.

## తల్లికి వందనం అందరికి వర్తింపు

మొదటిపేజీ తరువాయి..

వర్తింపజేస్తామన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో 72 వేల మంది విద్యార్థులు తగ్గారని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని మంచి విద్యా విధానాలపై అధ్యయనం చేస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యాశాఖలో మంచి విధానాలను అమలు చేస్తామని లోకేశ్ వివరించారు.

## 700కోట్ల అవినీతి

మొదటిపేజీ తరువాయి..

కాలంలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. కానీ, గత ప్రభుత్వ హయాంలో టీడీఆర్ బాండ్ల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. తణుకులో 29 బాండ్లు ఇచ్చారు.. వీటిలో అన్నీ అవకతవకలే జరిగాయి. గజాల కింద లెక్కలు వేయాల్సి ఉండగా.. ఎకరాల చొప్పున లెక్కలేసి బాండ్లలో అవకతవకలకు పాల్పడ్డారు. 1:200 నిష్పత్తిలో ఇవ్వాల్సింది 1:400 నిష్పత్తిలో ఇచ్చారు. విలువలూ పెంచేశారు. ఇదో పెద్ద కుంభకోణం .. దీని వల్ల ముగ్గురు సస్పెండ్ అయ్యారు. టీడీఆర్ బాండ్ల విషయంలో అవినీతి ఇలా కూడా చేస్తారా? అని ఆశ్చర్యం కలిగే రీతిలో స్కామ్ జరిగింది. రూ.వందల కోట్ల అవినీతి జరిగింది. గుంటూరులోనూ ఇదే తరహాలో వాల్యుయేషన్‌లో తేడాలు చూపించారు. 9 వేల గజాలు అయితే 20 వేల గజాలకు లెక్కలేసి టీడీఆర్ బాండ్లలో చూపించారు. ఈ స్కామ్ విషయంలో సీఎం చంద్రబాబుతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులూ చేయొద్దని అధికారులకు స్పష్టంగా చెప్పాం. ఏ స్థాయి నాయకుడైనా సరే నిబంధనలకు విరుద్ధంగా చేయమంటే.. చేయొద్దని సూచించాం‘ అని మంత్రి నారాయణ వెల్లడించారు.



# దారుణమైన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

దురదృష్టకరమని అన్నారు. చాలా రాష్ట్రాలు పేర్లు మంత్రి ప్రస్తావించ




లేదని, కేవలం రెండు రాష్ట్రాల పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశపెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు‘ అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్ధన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారంనాటి బడ్జెట్ లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్లా? అని ప్రశ్నించారు. తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా? అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటుచేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని మంత్రి ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ ‘ఇండియా‘ కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారంనాడు నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్‌అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ డోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# ఎపిలో అరాచాక పాలనకు నిరసనగా జగన్ ధర్నా

మొదటిపేజీ తరువాయి..

సాయంత్రం ధర్నా ముగించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో వైసీపీ ఆందోళనకు హాజరైన ప్రతి ఒక్కరికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాజరుకాకపోయినా మద్దతు తెలిపిన వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్‌లను జగన్ కోరారు. వీరిని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను కేంద్ర పెద్దలకు వివరించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.జగన్ ధర్నాకు



జంతర్ మంతర్‌లో జరుగుతున్న వైసీపీ ఆందోళనకు ఇక్కడికి వచ్చి మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను చూసి సంఘీభావం తెలిపిన పార్టీల నేతలకు కృతజ్ఞతలు అని చెప్పారు. ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకుపడ్డారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హేయమైన పనులపై జర్నలిస్టులు ఇకనైనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు.కాగా.. గత రాత్రే ఢిల్లీకి చేరుకున్న జగన్.. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. అలాగే మరో మూడు రోజుల పాటు ఢిల్లీలోనే వైసీపీ అధినేత ఉండనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు జాతీయస్థాయిలో మద్దతు లభించింది. ఇండియా కూటమిలోని పలు పార్టీల నేతలు ఈ దాడులను ఖండించి జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీ నిరసనకు జాతీయస్థాయిలో 8 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. సమాజ్‌వాదీ, ఐయూఎంఎల్, అన్నాడీఎంకే, శివసేన.. టీఎంసీ, జార్ఖండ్ ముక్తిమోర్చా, వీసీకే, ఆప్ పార్టీల నాయకులు జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీకి మద్దతు తెలిపినవారిలో సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, తృణమూల్ కాంగ్రెస్ నుండి నదీముల్ హాక్, అన్నా డీఎంకే నుండి తంబీ దురై వంటి కీలక నేతలు ఉన్నారు. వైసీపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండించిన నేతలు విపక్షాలపై దాడులు, అరాచకాలు సంప్రదాయం కాదని హితవు పలికారు.

# జాతీయ స్థాయిలో జగన్‌కు మద్దతుగా నిలిచిన ఇండియా కూటమి పార్టీలు..

ఢిల్లీ, సూర్య వాస్తవం ప్రతినిధి: దేశ రాజకీయాలలో ప్రాంతీయ పార్టీలు అన్ని బీజేపీ కూటమి,ఇండియా కూటమిగా విడిపోయి రాజకీయాలు నడుస్తున్నాయి.గత 5ఏళ్లుగా గడిచిన కాలంలో జగన్ బీజేపీ కూటమికి మద్దతు ఇచ్చి నిమ్మకు నీరెత్తనట్టు ఉన్నారు అని మన అందరికీ విదితమే. దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది ఏర్పడినపుడు ఆయా ప్రాంతీయ పార్టీలకు మద్దతుగా జగన్ నిలవాలసిన అవసరం ఉంది.బీజేపీ కూటమికి మద్దతు ఇచ్చి అధికారం పోగొట్టుకున్న జగన్ వైపు బీజేపీ నడుస్తుందా?అంటే బీజేపీ అసలు నడవదు.ఇప్పటికీ అయిన జగన్ తన వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. జగన్ పార్టీ కార్యకర్తల మీద దాడులు జరిగితే జాతీయ స్థాయిలో పార్టీలు స్పందించాలసిన అవసరం ఉందా! గతంలో అధికారంలో ఉండి ఒక్క సంఘటన మీద కూడా జగన్ స్పందించలేదు. మణిపూర్ అరాచక సంఘటనల మీద నోరు మెదపలేదు. అలాంటివి సంఘటనలు ఇండియా కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలు మరచిపోయి జగన్ ధర్నాకు మద్దతు ఇచ్చారు అనే అంశం కూడా గుర్తు పెట్టుకోవాలసిన అవసరం కూడా ఉంది. ఏరు దాటే వరకు ఏటి మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అనే సామెత జగన్ కు వరిస్తుంది.జగన్ కు అవసరం ఉన్నంత వరకు కార్యకర్తలు నా కుటుంభం అని అధికారం వచ్చాక గాలికి వదిలేశారు అనేది తిరుగులేని సత్యం.ప్రస్తుతం అలాంటి పద్ధతులకు స్వస్తి చెప్పి జాతీయ స్థాయిలో ఆయా రాష్ట్రాలలో సంఘటనలు జరిగితే స్పందించే గుణం అలవర్చుకోవాలి.జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలలో జరుగుతున్న పరిణామాలు గమనించి ఆయా పార్టీ నేతలతో మాట్లాడే లక్షణాలు కూడా అలవర్చుకోవాలి. జగన్ కి కష్టం వస్తే పార్టీ కార్యకర్తలు అందరూ బాధపడే రోజులు పోయాయి.జగన్ కష్టం మా కష్టం అనుకునే వారు కూడా లేరు.మీ ఇంట్లో తిని మా ఇంట్లో పని చేయండి అంటే చేసేవారు లేరు.కార్యకర్తలను మోసంచేసే నాయకులు ఉన్నారు.నాయకులు మోసం చేసే కార్యకర్తలు లేరు అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉంది. జాతీయ స్థాయిలో తటస్థంగా ఉంటే ఇబ్బందులు తప్పవు అని తెలిసి కూడా ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు జగన్ ధర్నాకు మద్దతు ఇచ్చారు.జగన్ కి మద్దతు ఇచ్చిన నాయకులకు కానీ,ఆయా రాష్ట్రాలలో ఏవైనా సంఘటనలు జరిగితే జగన్ స్పందించాలి.ఇతర రాష్ట్ర నాయకులను కలవాలి.పలు ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలి అనే అభిప్రాయంతో జగన్ ముందుకు నడవలసిన అవసరం ఉంది.

# ఆదాయా పెరిగినా అభివృద్ధి శూన్యం

మొదటిపేజీ తరువాయి..

ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బ్జడెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బ్జడెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

# జగన్ ఢిల్లీ టూర్ వెనక రాజకీయ కోణం

## జాతీయ స్థాయిలో నిలబడేందుకు యత్నం
## ఊతకర్ర కోసం విపక్షాల వైపు చూపు

అమరావతి,జూలై24(సూర్యవాస్తవం): ఇంతకాలం ఎపిలో అరాచకాలు జరిగినా పట్టించుకోని జగన్, ఇప్పుడు పల్నాడులో ఓ హత్యతో ఢిల్లీలో తన గళం వినిపించాలని బయలుదేరారు. అయితే ఇందులో ఆయన తన రాజకీయ భవిష్యత్‌ను కూడా వెతుక్కుంటున్నారని అర్థం అవుతోంది. ఉన్న 11 సీట్లతో ఎపిలో ఇప్పటి కిప్పుడు చేసేదేమీ లేదు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను అధిగమించడం కూడా ఇప్పట్లో కష్టమే ఈ క్రమంలో జాతీయ రాజకీయాల్లో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే వైసీపీ అధినేత జగగన్ ఇప్పుడు జాతీయ స్థాయిలో తనకు అండగా నిలబడే ఓ పార్టీ కోసం చూసుకుంటున్నారు. ఇప్పటి వరకూ ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు బీజేపీ టీడీపీ, జనసేనలతో కలిసిపోవడంతో తనను ఇబ్బంది పెడుతుందని తెలుసు. వివిధ కేసుల విషయంలో టిడిపి వదలబోదు. వచ్చే కొద్ది రోజుల్లో జగన్ పై కేసుల విచారణ ఊపందుకోవడం.. వివేకా హత్య కేసులోనూ కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. అలాగే తనపై కొత్త విచారణలు జరిగే అవకాశం ఉందని కూడా అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో జాతీయ పార్టీ అండ తనకు అవసరమని నమ్ముతున్నగా చెబుతున్నారు. ఇంతకాలం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసుల్లో బెయిల్ ఉంటుందో కూడా తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని ఢిల్లీ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వైసీపీ ప్రత్యేకహోదా కావాలని అడిగిందని జైరాం రమేష్ ప్రచారం చేశారు. హోదా కోసం వైసీపీ ప్రయత్నిస్తోందని చెప్పేందుకు ప్రయత్నించారు. వైసీపీకి ఆయన పబ్లిసిటీ చేసి పెట్టారు. మరో వైపు గతంలో రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ రాజ్యసభలో ప్రసంగించే విజయసాయిరెడ్డి ఇప్పుడు పల్లెత్తు మాట అనడం లేదు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం లేదు.. ఏపీలో షర్మిలను కాంగ్రెస్‌తో కలపకుండా.. ఆమె చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తున్నారు. ఇక్కడే అసలు రాజకీయం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జగన్ ఢిల్లీ పర్యటనకు ఎంచుకున్న అంశం జాతీయ రాజకీయాలకు సంబంధం లేనిది కానీ మోదీని కలుస్తానని జగన్ చెబుతున్నారు. కానీ తమ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యపై కలుస్తానంటే మోదీ సమయం ఇవ్వడం కుదరదు. రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు ఇచ్చే అవకాశం ఉంది. జగన్ పై సీబీఐ కేసుల్లో విచారణలకు సమయం దగ్గర పడింది. వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేస్తే.. ఆయన



పేరు కూడా బయటకు వచ్చింది. తాజాగా ఇసుక, మద్యం స్కాముల్లో ఈడీ, సీబీఐ విచారణలకు రంగం సిద్ధమయిందని చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మొత్తం అవినీతిని బయట పెట్టి సీబీఐ, ఈడీకి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ కారణంగానే జగన్ తొందరపడుతున్నారని అంటున్నారు. ఢిల్లీలో కలసి వచ్చే పార్టీలని కలుపుకోవాలని జగన్ తన పార్టీ ఎంపీలకు చెప్పారు. జగన్ కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుంది. బీఆర్ఎస్‌ను పక్కన పెడితే జాతీయ స్థాయిలో వైసీపీ దగ్గరకు వచ్చి మద్దతు పలికేవారు లేరు. జాతీయ రాజకీయాలకు జగన్ చాలా దూరంగా ఉంటూ వచ్చారు. ఈ కారణంగా ఆయనకు ఢిల్లీలో మిత్రులు లేరు. కానీ కలసి వచ్చే పార్టీల మద్దతు కోరుతామని అంటున్నారు. బహుశా ఇండియా కూటమిలోని పార్టీలే అని ఎక్కువమంది నమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరైనా ప్రతినిధి వచ్చి జగన్‌కు మద్దతు పలికే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. జగన్ కాంగ్రెస్‌కు దగ్గర అయితే ఎక్కువగా నష్టపోయేది షర్మిలనే. అసలు ఏపీలో రాజకీయ హింస లేదని వారి పార్టీ నేతలే చంపుకున్నారని ఆమె తేల్చేశారు. జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలో చేయబోయే ధర్నాకు ఇండియా కూటమిపార్టీలు వచ్చి మద్దతిస్తే రాజకీయం సమూలంగా మారినట్లే అనుకోవచ్చు. బీజేపీకి ఆయన ఎదురెళ్లాలని డిసైడయ్యారని భావించవచ్చు. ఆ తర్వాతా ఆయన క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొనే అవకాశం ఉన్నా..తనకు సపోర్టుగా ఇతర పార్టీలు ఉంటాయని జగన్ ధైర్యంగా ఉన్నారని చెబుతున్నారు. మొత్తంగా జగన్ రాజకీయం ఇప్పుడు ఏదో వైపునకు మొగ్గాల్సిన పరిస్థితికి వచ్చిందని అనుకోవచ్చు. బిజెపితో కలవడానికి అవకాశం ఎలాగూ లేదు కనుక ..కొంత బలంగా ఉన్న విపక్ష కాంగ్రెస్‌తో కలవడం అనివార్యం కావచ్చు.

# కేసీఆర్ పోరాటం.. రామాయణమంత

హైదరాబాద్,జూలై24 కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకుంటే భారతమంత అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశ అత్యున్నత సభ పార్లమెంట్. ఏపీ పునర్విభజన చట్టం ఏదైతే ఉన్నదో అందులో రెండురాష్ట్రాలకు హామీ ఇచ్చారు. అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు హామీలు ఇచ్చారు. 35పైగా హామీలు ఇచ్చారు. ఒక రాష్ట్రానికి చేయూతనిచ్చి.. మరో రాష్ట్రానికి మొండిచేయిచూపడం అన్యాయం. పక్కవారు బాగుపడితే సంతోషపడుతాం. ఆంధ్ర రాష్ట్రానికి డబ్బులు ఇచ్చారు సంతోషం. మనకు ఇవ్వలేదనే తెలంగాణలోని ప్రతిబిడ్డలో ఉన్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంత చిన్నచూపా అనే బాధ తప్పకుండా ఉన్నది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా.. ఎవరు ఇబ్బంది పెట్టినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారి మెడలు వంచే బాధ్యత.. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీగా.. తెలంగాణ గడ్డపై పుట్టిన పార్టీగా బీఆర్ఎస్‌దేననే మాట గుర్తు చేస్తున్నాను. కేసీఆర్ పోరాట పటిమ.. చేసిన కార్యక్రమాలు చెప్పాల్సి వస్తే.. పదేళ్లు కేంద్రంపై చేసిన ప్రయత్నాలు చెప్పాల్సి వస్తే రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకంటే భారతమంతా అంత కథ ఉన్నది. తప్పకుండా తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉన్నదని భావిస్తున్నాం' అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డదో లేదో.. సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయకముందే తెలంగాణలోని ఏడుమండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఆనాడు పోలవరం ముంపులో ఆంధ్రాలో కలిపితే మొట్టమొదటిగా స్పందించింది.. రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చింది.. ఆ నాటి మా పార్టీయే. ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా కొట్లాడింది మేమే. 2014, సెప్టెంబర్ 7న కేసీఆర్ ప్రధానిని కలిసి తెలంగాణ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వండి.. హోదా ఇవ్వండని కోరారు. ఒకసారి కాదు 1.15లక్షల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాలని సీఎంగా

కేసీఆర్ ఆ నాడు 2016 ఫిబ్రవరి 12లో కోరారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కలిశాం. ఒక్కసారి కాదు.. ఎక్కని కొండ లేదు.. మొక్కని బండలేదు అన్నట్లు ప్రతి ప్రాజెక్టు విషయంలో కేంద్రం వద్దకు పలుసార్లు పోయాం. కొన్ని సాధించాం.. కొన్ని సాధించలేకపోయాం. రకరకాల ప్రయత్నాలు చేశాం. వివక్షపూరిత వ్యవహారం చేసినప్పుడు సీఏఏ, ఎన్‌పీఏ, ఎన్ఆర్‌సీలాంటి విషయాల్లో తెలంగాణ శాసనభలో తీర్మానాలు ప్రవేశపెట్టి పాస్ చేసి కేంద్రానికి నిరసన తెలిపాం. విద్యుత్ చట్టం తెచ్చి మోటార్లకు మీటర్లు పెట్టాల్సిందేనని మెడపై కత్తిపెడితే దాన్ని వ్యతిరేకిస్తూ సభలో తీర్మానం చేశాం. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ విషయంలో నిరసన తెలిపాం. ఈ సందర్భంగా ప్రసంగానికి భట్టి విక్రమార్క అడ్డు తగిలారు. దీనికి స్పందిస్తూ వివక్ష ఇవాల్సింది కాదు పదేళ్లది' అన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నా లెక్కలేదు. ఓబీసీ గణన కావాలని స్టేట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆఖరికి కేంద్రం రైతుచట్టాలు రైతులకు వ్యతిరేకంగా చేస్తే పార్లమెంట్‌లో నిరసన తెలిపాం. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే మీకెందుకు ఇబ్బంది ? ఏం చెప్పాలో పంపండి. మాట్లాడుతాం. ఏం మాట్లాడాలో మీరే చెబుతారా? ఇది టూమచ్. నేను సీనియర్ సభ్యుడిని. ఐదుసార్లు గెలిచివచ్చాను. ఏం మాట్లాడాలో తెలుసు. హౌస్‌లో ఎలా ఉండాలో తెలుసు. ఈ రకంగా డిక్టేట్ చేయడం సరికాదు. మా పార్టీ పరంగా గతపదేళ్ల ప్రభుత్వంలో కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటే మొత్తం కేబినెట్ సీఎంతో సహా.. నూకలు తినండి అంటే ఢిల్లీలో ధర్నా చేసి వచ్చిన వాళ్లం. మాకు ఏం కొత్తకాదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది టీఆర్ఎస్ ఎంపీలు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలో ఇక్కడ మాత్రమే కాకుండా ఢిల్లీలో నిరసన తెలిపింది మా ఎంపీలే'నన్నారు. కంటోన్మెంట్ విషయంలో కేంద్రం ఇబ్బందిపెడుతుంటే వాటిని లేవనెత్తింది మేమే.



కోటి ఆశలతో ఏర్పడిన ఈ రాష్ట్రంలో కేంద్ర బడ్జెట్‌లో నిన్న అన్యాయం జరిగింది. రేవంత్‌రెడ్డి చిన్న వయసులోనే సీఎం అయ్యారు. కష్టపడి వచ్చారు. సంతోషం. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు. ఉత్సాహంగా చాలా ఉత్సాహంగా ప్రధానిని, కేంద్రమంత్రులను కలిశారు. కలిసి ఎన్నో విజ్ఞాపనలు చేశారు. మేం ఇచ్చినట్లే మీరు రేవంత్‌రెడ్డి వినపత్రాలు ఇచ్చారు. కానీ, న్యాయం మీకు జరుగలేదు. మేం మొదటి చెప్పేది అదే. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ చెప్పేవారు. యాచిస్తే రాదు తెలంగాణ.. శాసిస్తే తెలంగాణ వస్తది చెప్పేవారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలి. ఆనాడు సహకారం అందించినా,.. సమరం సాగించినా తెలంగాణ ప్రయోజనాలకే. ఏ రకమైన లాలూచి.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజీపడలేదు. ఏడుమండలాలు గుంజుకున్నప్పుడు నిరసించింది మేమే.. నిరసన తెలిపింది మేమే. పదేళ్లలో ఐదేళ్లు కేంద్రంలో ఎంపీగా ఉన్నారు. ఒక్కరోజు గొంతు విప్పారా? తెలంగాణ రాష్ట్రం రావాల్సిన హక్కుల గురించి పార్లమెంట్‌లో ప్రసంగించారా? అంటూ నిలదీశారు. కేటీఆర్ ప్రసంగానికి స్పీకర్ మాట్లాడుతూ.. తీర్మానంపై మాట్లాడాలని సూచించగా.. తీర్మానం ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. నోటిమాటలతో తీర్మానాలు కావాన్నారు. చర్చపై మాట్లాడుతున్నాం. మీరు రాసిస్తే అదే చదువుతా. చర్చలో పాల్గొని మాట్లాడున్నాం. హైకోర్టు విభజన కూడా పోరాటాలతోనే సాధించాం. కృష్ణా జలాల విషయంలో ట్రిబ్యునల్ తేల్చాలని.. రెఫర్ చేయాలంటే పదేళ్ల వెంటపడితే.. చివరకు కేసీఆర్ గట్టిగా నిలదీస్తే మొన్న ట్రిబ్యునల్‌కు రెఫర్ చేశారు. మేం సాధించిన అతిపెద్ద విజయం. అందుకే శాసించి సాధించుకోవాలి తప్పా.. యాచిస్తే కేంద్రం లొంగదు' అన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

**ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ**
**కేంద్రంతీరు, తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ**
**నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన**
**తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్**
**ఆగస్ట్ 2వరకు అసెంబ్లీ సమావేశాలు**
**సాగునీటి ప్రాజెక్టులపై మండలిలో చర్చ**

హైదరాబాద్,జూలై24 ): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.

ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తామను ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

# స్వాతంత్ర్యంతో పాటు స్వయం సమృద్ధి

## పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన తిలక్

ముంబై,జూలై23(సూర్యవాస్తవం): స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. . 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడి జయంతి నేడు! అలనాటి పోరాట యోధుడికి ఓ నివాళి!ఒక్కటి కాదు... ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమకారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్యవంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునేవారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్షణెళి పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం. ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్ర్యోద్యమ కాంక్షను రగిలించారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

బిజెపికి గుణపాఠం తప్పదన్న చాడ

హైదరాబాద్,జూలై23(సూర్య వాస్తవం): కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారని, తీవ్రమైన అన్యాయం జరిగిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు బీజేపీ పార్టీ నుంచి ఎనిమిది మంది ఎంపీలను గెలిపించారు. అయినా తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టు కూడా జాతీయ హోదా కల్పించలేక పోయారన్నారు. గ్యాస్ ధరలు, నిత్యవసలదారులు విపరీతంగా పెరిగాయి. ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఆంధ్ర, బిహార్ రాష్ట్రాలకు ప్యాకేజీ ఇస్తే హర్షించదగ్గ పరిణామం. కానీ, తెలంగాణకు ఎందుకు మొండి చేయి చూపించారని ప్రశ్నించారు. పెన్షన్లు, ఆదాయపన్ను స్లాబ్ రేట్లు తూతూ మంత్రంగా ప్రవేశపెట్టినా నిత్యవసర ధరలు పెరుగుపోయిన తరుణంలో వాటికి ఉపశమన మార్గాలు చేయలేదన్నారు. తెలంగాణకు ఒక సాగునీటి ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా కూడా ఇవ్వలేదని, కనీసం నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి గుణపాఠం చెబుతారని చాడ హెచ్చరించారు.

## కేంద్రం కేటాయించిన నిధులన్నీ వడ్డీకే ఇస్తున్నారు



అమరావతి, సూర్య వాస్తవం: నరేంద్ర మోడీ ఏపీకు కేటాయించిన బడ్జెట్ 15 వేల కోట్లు వింటూ ఉంటే చత్తరం భోజనానికి సిలార సాబ్ సిఫారసు లాగా ఉందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కే ఇందాదుల్లా ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది చాలామంది అమాయకుల ప్రజలకు తెలియదని నరేంద్ర మోడీ ఏపీకు కేటాయించిన బడ్జెట్ 15 వేల కోట్లు ఏపీ ప్రజలు వడ్డీతో సహా చెల్లించాల్సిన ఉంటుందని ఆయన ఆప్రకటనలో ఖండించారు. 15వేల కోట్లు ఆంధ్రకు కేటాయించిన బడ్జెట్ వరల్డ్ బ్యాంకు ద్వారా అప్పు ఇప్పించారని అది మోడీపెట్టిన బిక్షం కాదన్నారు. టిడిపి జనసేన బిజెపి నాయకులకు గొప్పగా చెప్పుకోవడం ఏపీ రాష్ట్ర ప్రజలందరికీ సిగ్గుచేటు అని ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్‌కు 82వ స్థానం

ఢిల్లీ, సూర్య వాస్తవం ప్రతినిధి : ప్రపంచంలోని శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ 82వ స్థానంలో ఉంది. ఈ పాస్‌పోర్ట్‌తో భారతీయులకు 58 దేశాల్లో ఎంట్రీ ఉంది. ఈ మేరకు హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ తాజా ర్యాంకింగ్స్?ను విడుదల చేశాయి. అంతర్జాతీయ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ నుంచి వచ్చిన డేటా ఆధారంగా ర్యాంకింగ్స్ ఇచ్చారు. శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాలో 195 దేశాలకు యాక్సెస్‌తో సింగపూర్ మొదటి స్థానంలో ఉండగా, ఆఫ్గనిస్థాన్ చివరి స్థానంలో ఉంది. జపాన్, స్పెయిన్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ (192) రెండో స్థానంలో ఉన్నాయి. ఆస్ట్రియా, ఫిన్‌లాండ్, ఐర్లాండ్, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, స్వీడన్ (191) మూడో స్థానంలో ఉన్నాయి. న్యూజిలాండ్, బెల్జియం, నార్వే, డెన్మార్క్, స్విట్జర్లాండ్ (190) నాలుగో స్థానంలో, ఆస్ట్రియా, పోర్చుగల్ (189) ఐదో స్థానంలో, గ్రీస్, పోలాండ్ (188) 6వ స్థానంలో, కెనడా, హంగేరీ, మాల్టా (187) ఏడో స్థానంలో, అమెరికా (186) ఎనిమిదో స్థానంలో, ఈస్టోనియా, లిథుయేనియా, యూఏఈ (185) తొమ్మిదో స్థానంలో, ఐస్‌లాండ్, లాట్వియా, స్లొవేకియా, స్లొవేనియా (184) పదో స్థానంలో నిలిచాయి.

## ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

-ఎస్.ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి

పోరుమామిళ్ళ సూర్య వాస్తవం: మండలంలో ఉన్న ప్రైవేట్ గుర్తింపు లేని విద్యా సంస్థల పైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి అన్నారు. బుధవారం పోరుమామిళ్ల మండలంలోని అంబేద్కర్ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలు



ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ బుక్స్ అంటూ, యూనిఫామ్ అంటూ వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, అలాగే గుర్తింపులేని విద్యాసంస్థలు నడుపుతూ మరియు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఫీజులు నోటీసు బోర్డులో బోర్డులో పెట్టకపోవడం దుర్మార్గమైన పరిస్థితి, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యాసంస్థలు తెరిచి రెండు నెలలు అవుతున్న పలుమార్లు జిల్లాలో ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించిన కూడా ఇప్పటివరకు కూడా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ఏవైతే అధిక ఫీజులు వసూలు చేసినటువంటి విద్యాసంస్థలను మరియు గుర్తింపులేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకపోతే ఎస్.ఎఫ్.ఐ మండల, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏ విద్యాసంస్థలు అయితే అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారో ఆ విద్యాసంస్థల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల ఉపాధ్యక్షులు వంశీ, మండల నాయకులు కిషోర్,కిరణ్ పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే కఠిన చర్యలు

-దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు

దువ్వూరు, సూర్య వాస్తవం : బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే ఇకపై కఠిన చర్యలు తప్పవని దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుబాబులపై దృష్టి సాదించామని, ఈ మద్య చాలా మంది బహిరంగంగా మద్యం తాగుతూ, తాగిన మత్తులో మద్యం బాటిల్లను ఇష్టారాజ్యంగా రోడ్లపై, పోలాల్లో ఎక్కడ పడితే అక్కడ బాటిల్లను పగులగొట్టడంతో ఆ పరిసరాల్లో పాదచారులకు, రైతులకు ఇబ్బందికర వాతావరణం సృష్టిస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో ఎస్ఐ శ్రీనివాసులు స్టేషన్ సిబ్బంది, పంచాయతి సిబ్బందితో కలిసి దువ్వూరు చుట్టుపక్కల మందుబాబులు మద్యం తాగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ దాడులు నిర్వహించి మందుబాబులపై కేసు నమోదు చేయడంతో పాటు అక్కడ ఉన్న మద్యం సీసాలను,సీసా ముక్కలను తొలగించారు.ఇకపై బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్

ఏలూరు సూర్య వాస్తవం: జిల్లాలో అక్రమ ఇసకాసురు లపై నిన్న ఒక్క రోజునే ఆకస్మిక తనిఖీలను నిర్వహించి ఐదు లారీలు నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని వారిపై వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాదారుల పై జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వాహన తనిఖీలను చేయుట కొరకు పోలీస్ సిబ్బంది స్పెషల్ టీం లను ఏర్పాటు చేసినట్లు, టాస్క్ ఫోర్సు టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 1 లక్కవరం పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదుచేసి 04 ముద్దాయి లను అరెస్టు చేసి 40 టన్నుల ఇసుక స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదు చేసి 3 లారీలు ఒక జె.సీ.బి సి స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయి లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 60 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నామన్నారు. పెదపాడు పోలీస్ స్టేషన్



పరిధిలో కోడి వ్యర్థాలను రవాణా చేస్తున్న నాలుగు లారీలను స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయి లను అరెస్టు చేసి కోడి వ్యర్థాలను ధ్వంసం చేశామన్నారు. ఎవరైనా ఇసుకను ఇతర ప్రాంతాలకు లేదా మరి ఏ రాష్ట్రాలకు గాని తరలించాలని ప్రయత్నం చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని కేసును నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## పొలంబడిలో వరి పంట పరిశీలన

సిద్ధవటం, సూర్య వాస్తవం: సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామంలోని




బుధవారం వరి పొలాలను పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కాండం తొలుచు పురుగు మరియు ఆకు చుట్టు పురుగు గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు క్లోరోపైరీ పాస్ అనే మందును ఒక లీటర్ నీటికి 2 ఎంఎల్ చొప్పున మరియు కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరానికి 10 కేజీలు చొప్పున ఇసుకతో కలిపి చల్లుకోవలెనన్నారు. పొలం నాటే సమయంలో వరి నారు కొనలు తుంచి నాటడం చేయవలెనని, తద్వారా కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుందన్నారు. కాండం తొలుచు పురుగు తల్లి పురుగు గుడ్లను నారు కొనలపై సామూహికంగా పెట్టి నూగుతో కప్పి ఉంచుతుందన్నారు. కొనలు తుంచి నాటడం వలన ఈ సమస్యాత్మక పురుగును ప్రారంభ దశలోనే నివారించవచ్చునన్నారు. తద్వారా పురుగు మందులు వినియోగం గణనీయంగా



తగ్గించవచ్చునన్నారు. అలాగే ప్రతి 2 మీటర్లుకూ ఒక అడుగు విస్తీర్ణం చొప్పున కాలి బాటలు తీయాలి, తద్వారా దోమ పోటు నివారణకు మార్గం సుగుమమవుతుందన్నారు. రసాయనిక మందులు పిచికారి, ఎరువుల వేయడానికి అనువుగా ఉంటుందన్నారు. వరి గట్లు చాలా చిన్నవిగా వున్నట్లు గమనించడం జరిగిందన్నారు. కనీసం ఒక అడుగు ఉండాలని, రాక పోకలకు అనువుగా ఉంటుందన్నారు. అలాగే సస్య రక్షణకు వేప గింజల ద్రావణం వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయసాయ సహాయకులు ప్రేమ్ కుమార్, బి. శివకుమార్, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఫ్రీ హోల్డ్ భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్

పోరుమామిళ్ల సూర్య వాస్తవం : గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పోరుమామిళ్ల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వీరయ్య మాట్లాడుతూ జిల్లాలోనే అతి దారుణ ప్రక్రియ బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని, బి.కోడూరు మండలం, మున్నెల్లి గ్రామ పంచాయతీలోని గోవిందాయ పల్లెలో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎంతోమంది విద్యను అభ్యసిస్తూ, పవిత్ర దేవాలయంగా కొనియాడుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తమ స్వార్థంతో, లంచాల కోసం కక్కుర్తి పడిన కొందరు రెవిన్యూ అధికారులు, సిబ్బంది, తమ ఇష్టం సారంగా ఆన్లైన్ చేస్తూ ఉన్న విధానంలో అతి దారుణంగా మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అధికారులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ను పాఠశాల స్థలాన్ని, అక్రమ పద్ధతిలో ఇతరులకు కట్టబెట్టడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే అదునుగా అందిన కాడికి దోచుకొని తమ ఇష్టానుసారంగా చిన్న పిల్లల భవిష్యత్తు కోసం కేటాయించిన పాఠశాల భూమిని రెవిన్యూ అధికారులు, సిబ్బంది తమ సొంత హక్కుగా భావించి ఉన్నఫలంగా వారి పేర్లపై సదరు భూమిని ఆన్లైన్ చేయడం మండలంలోని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సమగ్ర



విచారణ చేపట్టి, ఇలాంటి ప్రక్రియ ఎప్పుడూ జరుగకుండ బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టాలని కోరారు.ఇదే మున్నెల్లి పంచాయతీ గ్రామ పొలం సర్వే నంబరు 659/10లో 3.00 ఎకరాలు భూమి కోర్టులో ఉండగా మండల తహసిల్దారు వీఆర్వో అక్రమంగా కొండా పద్మావతి భర్త వెంకట్రామిరెడ్డి పేరు మీద ఆన్లైన్ చేశారు. సదరు భూమి కోర్టులో ఉన్నప్పుడే ఏ విధంగా ఆన్లైన్ చేస్తారు. రెవిన్యూ అధికారులు ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల ప్రజలను అడ్డం పెట్టుకొని వారి ఆర్థిక లావాదేవీలను కొనసాగించుకోవడం దారుణమైన విషయమని, వీరిపైన కఠిన చర్యలు తీసుకొని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కలసపాడు మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సగిలి గురయ్య పాల్గొన్నారు.

## సిద్దవటం సమస్యలు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన కుప్పాల

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ

సిద్దవటం సూర్యవాస్తవం: ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి



సిద్దవటం మండలంలో ఉన్న పలు ప్రజా సమస్యలు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బుధవారం విజయవాడలో కలిసి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించినట్లు తెలుగుదేశం పార్టీ మాజీ ఉమ్మడి కడప జిల్లా ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెన్నానది పరివాహ ప్రాంతమైన కడపాయపల్లె రైతుల భూములు పెన్నానది వరద బీభత్సంలో పూర్తిగా రైతులు నష్టపోయారని వైసీపీ ప్రభుత్వంలో రైతులకు భూములు కోతకు గురి కాకుండా రివిట్మెంట్ కట్టిస్తామని చెప్పి రైతులకు మోసం చేశారని ఏదో కంటి తుడుపు చర్యగా రైతులకు మోసం చేసి గ్రావిల్‌తో తాత్కాలిక మరమ్మతులు చేశారుతప్ప శాశ్వత పరిష్కారం లేదని రైతులకు ఆదుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు. సిద్ధవటం మండలంలో 18 గ్రామపంచాయతీలో వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని రోడ్లు కూడా సరిగా లేవని గ్రామ సర్పంచులకు ఎలాంటి నిధులు సమకూర్చక ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని గ్రామాలు అభివృద్ధి చెందేవిధంగా పరిష్కారం చేయాలని మంత్రికి వివరించినట్టు తెలియజేశారు మాచుపల్లి, ఖాదర్ బంగ్లా వంతెన పనులు చేపడతామని పాదయాత్రలో ఇచ్చిన హామీని పరిష్కారం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## రైతన్నల కోసం వైయస్ షర్మిలమ్మ నిరసన

అమరావతి, సూర్య వాస్తవం: రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఎడ తెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో నదులు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో వివిధ ప్రాంతాల్లో పంట పొలాలు నీటమునిగాయి. ఈ పరిస్థితుల్లో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. భారీ వర్షాలతో నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఆ క్రమంలో బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సమీపంలోని నందమూరు గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలంటూ.. నడుంలోతు నీళ్లలోకి దిగి తన వినూత్నం నిరసనను తెలిపారు.



## నూతన గార్డ్ రూమ్ ప్రారంభించిన కమాండెంట్

సిద్దవటం సూర్యవాస్తవం

బెటాలియన్ లో కమాండెంట్ బంగ్లా వద్ద గల గార్డ్ రూమ్ ను బుధవారం కమాండెంట్ ఆయన సతీమణితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ మాట్లాడుతూ ఇంతక మునుపు ఇక్కడ సిబ్బంది టెంట్ హౌస్ లో ఉండి డ్యూటీ చేయడం జరిగింది వారి యొక్క ఇబ్బందిని గమనించి వారికి పర్మనెంట్ రూమ్ ఉండాలని చెప్పి ఇక్కడ గార్డ్ రూమ్ ని ఏర్పాటు చేయడం జరిగినది దీనివలన సిబ్బందికి






ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్యూటీ చేయవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ పి.ఎన్.డి. ప్రసాద్, ఆర్.ఐ. లు ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడు

పోరుమామిళ్ల సూర్య వాస్తవం : పోరుమామిళ్ల రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో చెట్టుకు ఉరి వేసుకొని చంద్రశేఖర్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటుగా వెళ్ళిన కొంతమంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై తిమోతి శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చంద్రశేఖర్ కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన వ్యక్తి అని, అతను తన భార్యతో కలిసి బలిజ కోటలో కొన్ని సంవత్సరాల క్రితం జీవనం



చేసేవాడని, ప్రస్తుతం కుటుంబం నుండి వేరుగా ఉన్నట్లు సమాచారం. ఆయన కర్నూలు జిల్లాలో బేల్దారి పని చేసుకుంటూ ఉండేవాడని, తాగి తిరుగుతూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న వివరాలు తెలియాల్సి ఉంది. పోరుమామిళ్ల ఎస్సై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## శిక్ష సప్తహ్ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

ఓబులవారిపల్లె సూర్య వాస్తవం: స్థానిక నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడులో మంగళవారం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం శిక్ష సప్తహ్ పేరుతో ఏడు రోజులు కార్యక్రమంను ఏర్పాటు చేశారు. అదే విధంగా టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ ప్రదర్శన ను కూడా విద్యార్థులుతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానో



పాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచి నడవడికతో, చదువుమీద శ్రద్ధ చూపిస్తూ,క్రమం శిక్షణతో మెలగాలని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే ఈ కార్యక్రమాన్ని ఏడు దినములు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుతో పాటు, ఉపాద్యాయులు శివప్రసాద్, సుజాత, సుధాకర్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారాన్ని నిలబెట్టుకునే విధంగా కేంద్ర బడ్జెట్

– కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్

పోరుమామిళ్ల సూర్య వాస్తవం : కేంద్రం నిన్న విడుదల చేసిన బడ్జెట్, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకే అన్న విధంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ ఎద్దేవా చేశారు. దేశంలో సుమారు 30 రాష్ట్రాలు ఉంటే తమ మిత్రపక్షాలైన రాష్ట్రాలకే బడ్జెట్, అన్న చందంగా నిన్న విడుదల చేసిన బడ్జెట్ ఉందని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయ రంగాన్ని విస్మరించి రైతాంగానికి అనునిత్యం అవసరమైన పురుగుల మందుల ధరలపై పన్ను భారం పెంచడం ఒక ఇంత రైతులకు భారంగా ఉందని, అలాగే అనునిత్యం ప్రమాదాలకు గురవుతున్న రైల్వే వ్యవస్థ పైన చిన్నచూపు చూశారా అని, అనిపిస్తున్నట్లుగా ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి



సంబంధించి ప్రత్యేక హోదా ఊసే లేదని, విజయవాడ మెట్రో ప్రతిపాదనే లేదని, వివిధ సంస్థల ద్వారా రాజధాని ప్రాంతానికి 15 వేల కోట్ల రూపాయలు ఏ లెక్కన ఇస్తారో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరంపై ప్రతిపాదనలు తప్ప ఏ మాత్రం నిధులు కేటాయిస్తారో స్పష్టంగా చెప్పలేదని ఆయన పేర్కొన్నారు. కేవలం 12 పార్లమెంట్ సభ్యులతో మిత్రపక్షం నడుపుతున్న బీహార్ రాష్ట్రానికి పెద్దపీట వేసి, 16 ఎంపీలతో టిడిపి, ఇద్దరు ఎంపీలతో జనసేన, నలుగురు ఎంపీలతో వైసిపి, మిగతా బిజెపి ఎంపీలతో మొత్తం 25 ఎంపీలు బిజెపికే ఉన్న , ఆంధ్ర రాష్ట్రానికి తక్కువ కేటాయింపులు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఇది కేవలం అధికారాన్ని నిలబెట్టుకునే బడ్జెట్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

## తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

నల్లచెరువు జులై 24 సూర్య వాస్తవం
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అజయ్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ



సందర్భంగా కార్యాలయంలోని భూ రికార్డుల గదులను పరిశీలించారు. మండల పరిధిలో భూ సమస్యలు ఏమైనా ఉంటే వీలైనంత తొందరలో పరిష్కరించాలని తాహసిల్దార్ రవికుమార్ ను ఆదేశించారు. భూములకు సంబంధించిన రికార్డులను భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం కార్యాలయంలోని సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించి పెండింగ్లో ఉన్న వాటి గురించి తహసిల్దార్ తో ఆరాతీశారు. అనంతరం కార్యాలయం చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, తాహసిల్దార్ రవికుమార్, ఆర్ఐ అశోక్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రావు, జూనియర్ అసిస్టెంట్ హరిత, వీఆర్వోలు వీఆర్ఏలు తదితర రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం రాష్టానికి ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత

-ఈ మాత్రానికే చంకలు గుద్దుకోవాలా
-ఏపిసిసి మీడియా ప్రతినిధి తులసి రెడ్డి.

వేంపల్లి, సూర్య వాస్తవం: మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కొందరు టి డిపి,బిజెపి నాయకులు చంకలు గుద్దుకోవడం విడ్డూరం. అమరావతికి ఇవ్వబోయేది గ్రాంట్ కాదని, ప్రపంచ బ్యాంక్ అప్పు అని కేంద్ర ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి స్పష్టంగా చెబుతున్నప్పటికీ



కొందరు రాష్ట్ర నాయకులు గ్రాంట్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రత్యేక హోదా ప్రస్తావన లేనందుకా? లేకా కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ప్రస్తావన లేనందుకా? దుగరాజపట్నం ఓడ రేవు ప్రస్తావన లేనందుకా? లేకపోతే విశాఖ మెట్రో,విజయవాడ మెట్రో, విశాఖ రైల్వే జోన్ ,కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రస్తావన లేనందుకా ? అదేవిధంగా పోలవరం కు, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ క్రింద నిధులు మంజూరు చేయనందుకా? దేశాన్ని అప్పుల భారత్ చేసినందుకా? దేనికి మీరు ఇంత ప్రచార్భాటంచేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రావలసిన దానికోసం కృషి చేయాలని టిడిపి,బిజెపి నాయకులకు కాంగ్రెస్ పార్టీ సూచిస్తోంన్నారు.

## అక్రమ మద్యంపై దాడులు

**ఒకరి అరెస్టు... 384 టెట్రా పాకెట్లు స్వాధీనం**

**కర్నాటకలోని బాగేపల్లి నుండీ అక్రమంగా తరలించి విక్రయిస్తున్న వైనం**

అనంతపురం క్రైమ్ (సూర్య వాస్తవం):
జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో యల్లనూరు పోలీసులు కర్నాటక మద్యంపై దాడులు నిర్వహించారు. పుట్లూరు సీఐ ఆధ్వర్యంలో యల్లనూరు పోలీసులు చింతకాయ మంద గ్రామానికి చెందిన నిమ్మకాయల రామాంజినేయులును అరెస్టు చేశారు. రాబడిన పక్కా సమాచారంతో




గ్రామంలోని ఓ వామిదొడ్డిలో దాచిన కర్నాటక మద్యంకు సంబంధించిన 384 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. కర్నాటకలోని బాగేపల్లి నుండీ అక్రమంగా తరలించి గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది.

## మహిళా పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న

అనంతపురం (సూర్య వాస్తవం): జిల్లాలోని మహిళా పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న హామీ ఇచ్చారు. జిల్లాకు బదిలీపై కొత్తగా వచ్చినా ఎస్పీ రత్నను మహిళా పోలీసుల సంఘం రాయలసీమ జోన్ అధ్యక్షురాలు ఎంవీ భవాని(అమడగూరు మండలం), ధర్మవరం చెందిన మహిళా పోలీస్ కృష్ణవేణి ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా పోలీసులు ఎస్పీ రత్నను పుట్టపర్తిలో ఆమె ఛాంబర్ లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్షేత్ర స్థాయిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీకి వివరించారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ త్వరలోనే మహిళా పోలీసులందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, అందరి సమస్యలు తెలుసుకుంటానని హామీనిచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మాటిచ్చారు.



# సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
డెంగ్యూ వ్యతిరేక మాసో త్సవములో మండల అభివృద్ధి అధికారి రామారావు వైద్యాధికారులు డాక్టర్లు సుజాత కార్తీక్ ఆధ్వర్యంలో పత్తికొండ హైస్కూల్ విద్యార్థులతో పట్టణములో డెంగ్యూ స్టాప్ డయేరియా పై ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. పురవీధుల గుండా దోమలు పుట్టరాదు దోమలు కుట్టరాదు దోమ తెరలు వాడాలి దోమకాటు నుండి రక్షణ పొందాలి వేపాకు పొగ దోమలకు సెగ అనే స్లోగన్స్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా డాక్టర్లు మండల అభివృద్ధి అధికారి రామారావు వైద్యులు సుజాత కార్తీక్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యముతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చునన్నారు. దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని చెప్పారు. ఆడ ఎడిస్ ఈజిప్ట్ జాతికి చెందిన టైగర్ దోమ ద్వారా డెంగ్యూ జ్వరము వస్తుందని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష లు చేయించుకుని మందులు వాడాలన్నారు. దోమలు పెరగకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని చెప్పారు. ఇంటి పరిసరాలలో రోళ్ళు టైర్లు కొబ్బరి బొండాలు టెంకాయ చిప్పలు ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడాలని తెలియజేశారు. ఫ్రైడే డ్రైడే పాటించాలని సాయంత్ర పూట వేపాకుపొగ వేసుకోవలన్నారు. ఆహారము త్రాగే నీరు కలుషితం కావడము వల



వాంతులు విరేచనాలు అయ్యే అవకాశం ఉ ఒదని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగే నీరు వేడి చేసి చల్లారిన తర్వాత త్రాగాలని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసుంధర ఈఓఆర్డీ మునిసామి హై స్కూల్ ఉపాధ్యాయులు, పబ్లిక్ హెల్త్ నర్స్ గంగరత్న ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్ లక్ష్మీదేవి ప్రకాష్ వరలక్ష్మి ఆరోగ్య కార్యకర్తలు చాముండేశ్వరి నరసమ్మ, లక్ష్మి శంకరమ్మ చైతన్య వసుంధర వాణి రుద్రమ్మ లలిత పుష్పాంజలి లావణ్య చైతన్య కళావతి హైమవతి యంఎల్ హెచ్పీలు కరుణ ప్రసన్న పుష్ప అనిల్ మౌనిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్య పరిష్కరించాలి

మైదుకూరు సూర్య వాస్తవం:
మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులో బళ్లారి



కృష్ణపట్నం నేషనల్ హైవే పనులను హైవేకు భూములు కోల్పోయి నష్టపరిహారవందని బాధిత రైతు కుటుంబాల సభ్యులతో కలిసి హైవే పనులను అడ్డుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అనంతరం నేషనల్ హైవే కాంట్రాక్ట్ ప్రతినిధులు పోలీస్ అధికారులకు సమాచారం అందజేయడంతో మైదుకూరు అర్బన్ సిఐ పీ మస్తాన్, అర్బన్ సబ్ ఇన్స్పెక్టర్ గణ మద్దిలేటి తమ సిబ్బందితో హైవే పనులను అడ్డుకున్న ప్రాంతానికి చేరుకోని పనులను అడ్డుకొని నిరసన తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులతో మరియు హైవేకు భూములు కోల్పోయిన బాధిత రైతు కుటుంబాల సభ్యులతో పోలీస్ అధికారులు మాట్లాడి సమస్యను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా తహసిల్దారు గారు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉ త్నన్నమైతే ఆ సమస్యలను అధికారులు పరిష్కరించకపోవడం వలన బాధితులు అయితే నేమి రైతు సంఘం నాయకులైతేనేమి ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేయవలసిన అగత్యం అవసరం అవుతా ఉన్నదని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నేషనల్ హైవేకు భూములు కోల్పోయిన బాధిత రైతు కుటుంబాల చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి వారికి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలింగారి పెద్ద పుల్లయ్య, రైతు సంఘం నాయకులు కొమ్మినేని చెన్నయ్య, కంచం నారాయణ మరియు బాధిత రైతు కుటుంబాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రైతులతో రాహుల్ గాంధీ భేటీ

ఢిల్లీ, సూర్య వాస్తవం ప్రతినిధి:
కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్ కాంప్లెక్స్లో రైతులతో సమావేశం అయ్యారు. పార్లమెంట్లోని రాహుల్ గాంధీ ఛాంబర్లో ఈ భేటీ కొనసాగుతోంది. అయితే ఈభేటీ ఇప్పటికే చర్చనీయాంశమైంది. తనను కలిసేందుకు వచ్చిన రైతులను పార్లమెంటులోకి అనుమతివ్వలేదని ఆరోపించారు. వారిని తన కార్యాలయానికి తానే ఆహ్వానించినట్లు వెల్లడించారు. రైతులు కావడంవల్లే వారిని వారిని లోనికి






అనుమతించలేదన్నారు. అయితే ఈ విషయం మీడియా ముందుకు రావడంతో రాహుల్ను కలిసేందుకు రైతులను అనుమతించారు. ఇకపోతే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో 12 మంది సభ్యులతో కూడిన రైతు ప్రతినిధుల బృందం పార్లమెంటు భవనంలో భేటీ అయ్యింది. ఈ బృందంలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన నేతలు ఉన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు రాజా బరార్, సుఖ్జీందర్ సింగ్ రంధావా, గుర్జీత్ సింగ్ ఔజ్లా, ధరమ్వీర్ గాంధీ, దీపేందర్ సింగ్ హుడా, జై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వైపు.. మాజీ ఎమ్మెల్యే చూపు..!?

అమరావతి, సూర్య వాస్తవం:
ఏపీలో శాంతిభద్రతలకు పూర్తిగా విఘాతం కలిగిస్తున్నారంటూ ఢిల్లీలో జగన్ ఓ పక్క ధర్నా చేస్తుంటే.. మరో పక్క పార్టీలో పెద్దలు తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఒకరు తాజాగా రాజీనామా చేశారు. తాజాగా పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య వైసీపీకి రాజీనామా చేశారు. అయితే రాజీనామా అనంతరం ఆయన జనసేనలో చేరే అవకాశం ఉందనే వార్తలు తెరపైకి వస్తున్నాయి.

## రైల్వే స్టేషన్ లో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం

నల్లచెరువు జులై 24 సూర్య వాస్తవం
మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్లో నెలకొన్న పలు సమస్యలపై బుధవారం మండల రైల్వే కమిటీ సభ్యులు స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లచెరువు



స్టేషన్ నందు ఎక్కువ మంది ప్యాసింజర్లు తిరుపతి ధర్మవరం వంటి ప్రాంతాలకు వెళ్లి వస్తుంటారన్నారు. దీని కారణంగా సరైన సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వికలాంగులైన ప్యాసింజర్ల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కోరారు. రాత్రి సమయంలో ప్రయాణించే రైళ్లను ఆపాలని తెలిపారు. వికలాంగులు వృద్ధులు రైలు ఎక్కడానికి దిగడానికి అనుకూలంగా ప్లాట్ఫామ్ సరిగ్గా నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న టికెట్ బుకింగ్ గదిని మరమ్మతులు చేయించాలని కోరారు. ప్రయాణికులకు అనుకూలంగా రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలతో పాటు త్రాగునీటిని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కమిటీ సభ్యులు కేసి. వెంకటనారాయణ కే. శంకరాచారి, రఘునాథ్ రెడ్డి, కే. వెంకటనారాయణ, జే. శంకర, భాష, బార్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో మాపై అక్రమంగా కేసులు పెట్టారు: జే సీ ప్రభాకర్ రెడ్డి

-తాడిపత్రి నుంచి సుమారు 150 వాహనాల్లో అనుచరులతో కలిసి వచ్చిన జెసి
- రాళ్ల దాడి కేసుల్లో పోలీసులు వైసిపికి అనుకూలంగా వ్యవహరించారు
-అనంతపురం ఒకటో పట్టణ పీఎస్ ఎదుట నిరసన

అనంతపురం (సూర్య వాస్తవం):
వైసిపి అధికారంలో ఉండగా తనపై అక్రమ కేసులు బనాయించిన మాజీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ రవాణా శాఖ మంత్రి పేర్ని నాని డిటిసి శివప్రసాద్, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మరికొందరిపై కేసు నమోదు చేయాలని కోరుతూ అనంతపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ధర్నాకు దిగారు బుధవారం ఉదయం తాడిపత్రి నుంచి 150 కార్ల ర్యాలీతో అయనన అనంతపురానికి చేరుకున్నారు. వందలాది మంది అనుచరణగణంతో జెసి పోలీస్ స్టేషన్ ముందే బైఠాయించారు. అనంతపురంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వంలో కొందరు నేతలు అధికారులు జెసి ప్రభాకర్ రెడ్డిపై ప్రస్తుత తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్రెడ్డిపై చేసిన ఆరోపణలు అక్రమకేసుల ఎపిసోడ్కి సంబంధించి 2019 నుంచి జరిగిన వ్యవహారాలపై 60 పేజీలతో ఫిర్యాదులు తయారు చేశారు. 12 సెట్లు అనంతపురం వన్ టౌన్ పోలీసులకు అందించిన అనంతరం అక్కడి నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయానికి జెసి ప్రభాకర్ రెడ్డి వెళ్లారు. ప్రతి కంప్లైంటుకు ప్రశ్న



జవాబు సాక్షాన్ని జోడించి ఇచ్చారు. పకడ్బందీగా కేసులకు సంబంధించి సాక్ష్యాలు అన్ని పత్రాలను జోడించి ఇవ్వడం వల్ల మరోసారి దానిమీద విచారణ చేయకుండా కేవలం క్రాస్ చెక్ చేసుకుని కేసు నమోదు చేయడానికి వీలు ఉండే విధంగా అన్ని ఆధారాలు సమర్పించారు. ఉదయం 11 గంటలకు అనంతపురం చేరుకొని ఫిర్యాదులు చేశారు. ఇందులో అధికారుల ప్రమేయం గురించి వారికి సంబంధించిన వివరాలపై ఆధారలతో సమర్పించారు. ప్రభాకరరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసేందుకు అంగీకరించచారు. దీంతో ఆయన ఆందోళన విరమించారు.

## అర్హులందరుకీ మిషన్ వాత్సల్య అందాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, సూర్య వాస్తవం:
జిల్లాలో అర్హత కలిగిన వారికి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మిషన్ వాత్సల్య పథకం అందేలా చూడాలని స్పాన్సర్షిప్ ప్రోగ్రామ్ కమిటీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో మిషన్ వాత్సల్య పథకం సంబంధించి స్పాన్సర్షిప్ ప్రోగ్రామ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి, డీసీపీఓ మంజునాథ, పీఓలు వెంకటేశ్వరి, చంద్రకళ, శిశుగృహ మేనేజర్ దీప్తి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కృష్ణమాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మిషన్ వాత్సల్య గైడెన్స్ ప్రకారం ఆరు కేటగిరీలలో వచ్చిన అప్లికేషన్లను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలన్నారు. ఒక బిడ్డ జీవ సంబంధమైన కుటుంబంలో (విస్తృత కుటుంబం మరియు రక్త బంధీకులతో సహా ) అతని/ఆమె విద్యను కొనసాగించేందుకు వీలుగా హాని కలిగించే కుటుంబానికి స్పాన్సర్షిప్ నివారణ మరియు పునరావాస మద్దతు, ఉంటుందని తెలిపారు. స్పాన్సర్షిప్ కోసం ప్రమాణాలు : తల్లి వితంతువు లేదా విడాకులు తీసుకున్న లేదా కుటుంబ విడిచిపెట్టి



వెళ్లినా వారి పిల్లలకు పెద్ద కుటుంబంలో నివసిస్తూ పిల్లలు అనాధలుగా ఉన్న వారికి, తల్లితండ్రులు ప్రాణాపాయ/ప్రాణాంతక వ్యాధికి గురైన వారికి, తల్లితండ్రులు అసమర్థులు లేదా పిల్లలను ఆర్థికంగా మరియు శరీరకంగా చూసుకోలేని వారు మరియు భౌతికంగా దూరమైన వారు, జేజే చట్టం, 2015 ప్రకారం సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలు అంటే ఇల్లు లేకుండా, ఏదైనా ప్రకృతి వైపరీత్యానికి గురైన వారు, బాల కార్మికులు, బాల్య వివాహ బాధితులు, పిల్లల అక్రమ రవాణా, హెచ్.ఐ.వీ, ఎయిడ్స్ బాధిత పిల్లలు, వికలాంగులు, తప్పిపోయిన లేదా పారిపోయిన పిల్లలు, బాల యాచకులు లేదా వీధిలో నివసిస్తున్న, హింసకు గురైన లేదా దుర్వినియోగం చేయబడిన లేదా దోపిడీకి గురైన పిల్లలు మద్దతు మరియు పునరావాసం అవసరం, 6 పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్స్ స్కీమ్ కింద కవర్ చేయబడిన పిల్లలు స్పాన్సర్షిప్ కోసం అర్హులు. మిషన్ వాత్సల్య పథకం కింద అర్హత కలిగిన పిల్లలకు స్పాన్సర్షిప్ లేదా పోస్టర్ కేర్ లేదా ఆఫ్టర్ కేర్ కోసం ఒక్క చిన్నారికి రూపాయలు 4000/- నెలవారి గ్రాండ్ అందించబడుతుందన్నారు. ఈ ప్రయోజనం కోసం ప్రతి జిల్లాలో స్పాన్సర్షిప్ మరియు పోస్టర్ కేర్ ఫంటిని సమీక్షించడానికి మరియు మంజూరు చేయడానికి స్పాన్సర్షిప్ మరియు పోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ ఉంటుందని, ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్గా, డిడబ్ల్యు అండ్ సిడబ్ల్యూ అండ్ ఈవో కన్వీనర్ గాను, చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ కన్వీనర్ గాను, జిల్లా బాలల సంరక్షణ అధికారి సభ్యుడుగా, రక్షణ అధికారి కార్యదర్శిగా, స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ ప్రతినిధి, ఎన్జీవో ఆర్డీటీ ప్రతినిధి సభ్యులుగా ఉంటారని తెలిపారు.

## కమలా హ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

**డెమోక్రటిక్ అభ్యర్థిత్వత్వం దాదాపుగా ఖరారు**

**పోరాడితేనే విజయం దక్కుతుందన్న కమలా**

వాషింగ్టన్,జూలై24 : అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్న అమెరికా ఉపాధ్యక్షురాలు తొలి ప్రసంగం చేశారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అన్న ఆమె.. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్ల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ దాదాపు ఖరారైనట్లే. పార్టీల మెజార్టీ నేతలు ఆమెకు మద్దతు ప్రకటించడంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల అనంతరం తొలిసారిగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. దేశ భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని తెలిపారు. విస్కాన్సిన్ లోని మిల్వాకీలో కమలా హారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్ద పెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలు జరుపుతున్నారు.



తన ప్రచారానికి విరాళాలు ఇచ్చిన వారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కానీ, మా పార్టీ అలా కాదు. మేం ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నాం. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే మాకు 24 గంటల్లోనే (హారిస్ అభ్యర్థి అవుతారన్న వార్తల తర్వాత) భారీ ఎత్తున విరాళాలు అందాయి. ప్రజల మద్దతుతోనే అది సాధ్యమైంది. ప్రజా ప్రయోజనాలే తొలి ప్రాధాన్యంగా మేం పాలన అందిస్తాం అని కమలా హారిస్ తెలిపారు. ఈ దేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. అమెరికన్ల భవిష్యత్తు తరాల కోసం, స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం. అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలి. మాతృత్వపు స్వేచ్ఛను మేం గౌరవిస్తాం. తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉ ంటుంది. వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉ ండదు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం అని హారిస్ అన్నారు. పోరాడినప్పుడే విజయం దక్కుతుంది అని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోస్టాఫీసు సేవలను వినియోగించుకోండి,

అవగాహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది.

రైల్వే కోడూరు సూర్య వాస్తవం.

స్థానిక పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న పోస్టల్ శాఖలో ఆర్ డి, ఇన్సూరెన్స్, యాక్సిడెంట్, ఐ పి పి బి, తదితర పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైల్వే కోడూరు పోస్టల్ శాఖ అధికారిణి ఉమ




తెలిపారు. బుధవారం పలు వినియోగదారులకు పోస్టల్ శాఖకు సంబంధించిన పలు రకాల సేవలను వినియోగదారులకు సేవలను వినియోగించుకునే విధంగా తెలియజేశారు. ముఖ్యంగా ఆర్డి, ఇన్సూరెన్స్, ప్రమాద బీమా తదితర వాటిపై ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అందరిని కోరారు. అదేవిధంగా భారత ప్రభుత్వం మరెన్నో సంక్షేమ పోస్టల్ శాఖకు సంబంధించిన పథకాలను కూడా అమలు చేస్తున్నదని వీటి ద్వారా వినియోగదారులకు పలు రకాల లాభాలు ఉన్నాయని ఆమె అందరూహోసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, నాగమణి, సుప్రియ, మెర్సి, భాష తదితరులు పాల్గొన్నారు.

## పాత టెస్ట్ బుక్కులు విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నవి ఏమైనట్లు?

రైల్వేకోడూరు సూర్య వాస్తవం,

రైల్వే కోడూరు పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలు క్రితం దాదాపు నాలుగు టన్నులు ఉన్న టెస్ట్ బుక్స్




మాయమైయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా కార్యాలయంలోని ఒక మారుమూల గదిలో ఉన్న పాత పుస్తకాలు ఎవరికీ చెప్పకుండా గత ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ట్రాక్టర్ కి లోడు చేసి అయ్యప్ప గుడి సమీపంలో అమ్మివేసినట్లు సమాచారం. అయితే ఈ సమాచారం కొంతమంది టీచర్లు గుసగుసలాడుకుంటూ పాత్రికేయులకు తెలియజేసినట్లు తెలిసింది. ముఖ్యంగా కొన్ని సంవత్సరాలుగా గదిలో ఉన్న టెస్ట్ బుక్కులు పూర్తిస్థాయిలో నాలుగు టన్నుల దాకా ఉంటాయని వీటిని ఎటువంటి సమాచారం లేకుండా అమ్మి వేయడం జరిగినట్లు సమాచారం. వీటి విలువ 50 వేలకు పైగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారుల కు కూడా తెలియజేయకుండా గోప్యంగా ఉంచినట్లు సమాచారం. అయితే అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని సమాచారాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కొంతమంది ఉపాధ్యాయులు, స్థానికులుహోతెలియజేశారు.

## కలెక్టర్‌ను కలసిన జె.సి

కడప సూర్య వాస్తవం: వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందుగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



వారిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన జె.సి అతిథి సింగ్ పూల మొక్కను అందజేశారు.

## నరసాపురం ఎంపీడీవో మృతికి నిరసన..!

దువ్వూరు,సూర్య వాస్తవం :

తూర్పు గోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు పలువురి వేదింపులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని అందుకు నిరసనగా దువ్వూరు లో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిరసన తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఎంపీడీవో సుగుణ శ్రీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ సూపరింటెండెంట్ నాగేంద్రబాబు ఏపీవో డాక్టర్ వసంత కుమార్ ఈసీ ఇందిరా ప్రియాంక ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాను అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తాం..!

### – నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అధితి సింగ్

కడప సూర్య వాస్తవం :

రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, జిల్లా ప్రజల అభిమా



నంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని. వైఎస్ఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమె జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా ఉదయం 10.10 గంటల సమయంలో జెసిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, జిల్లా కలెక్టర్ సూచనలు, ఆదేశాల మేరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల



సహకారంతో జాయింట్ కలెక్టర్‌గా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు, ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికి జిల్లా



కలెక్టర్ కు తమ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, పులివెందుల, బద్వేలు డివిజన్ల ఆర్డీవోలు వెంకటేష్, చంద్రమోహన్, ఐ అండ్ పీఆర్ ఎడి పి. వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన అధికారి క్షేత్రస్థాయి పర్యటన

శాంతిపురం జూలై 24 సూర్య వాస్తవం

చిత్తూరు జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి బుధవారం శాంతిపురం మండలం లో పలు గ్రామాలలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. అందులో భాగంగా మండల పరిధిలోని 121 పెద్దూరుగ్రామపంచాయతీ లోని వివిధ రైతుల పొలాలు పరిశీలించారు. స్థానిక రైతు బి నారాయణ రెడ్డి బంతిపూల తోటను పరిశీలించి తడి వాతావరణ పరిస్థితులు దృష్ట్యా బంతి పూల తోటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను గురించి ఆ రైతుకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఆయన వివరించారు.మల్చింగ్ పేపర్



వేసుకున్న రైతులకు హెక్టారుకు 16,000 రూపాయలు,బంతి, చామంతి, కనకాంబరం, మొదలైన పూల తోటలకు హెక్టార్ కు 16000 రూపాయలు సబ్సిడీ అందిస్తుందన్నారు.టిష్యూ కల్చర్ బనానా పంట సాగుకు రెండు సంవత్సరాలకు కలిపి హెక్టార్ కు దాదాపు 41,850రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. తీగ జాతి కూరగాయల సాగు కు హెక్టార్ కు 18,750 రూపాయలు సబ్సిడీ ఉద్యాన శాఖ ద్వారా అమలు చేయబడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిణి డింపు ప్రియశ్రీ, గ్రామ ఉద్యాన సహాయకులు మనోజ్ కుమార్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

### ఇండ్ల వీరారెడ్డిని పరామర్శించిన రెడ్యం దంపతులు

మైదుకూరు సూర్య వాస్తవం:

మైదుకూరు నియోజకవర్గం లోని గుడిపాడు గ్రామానికి చెందిన మా సమీప బంధువు ఇండ్ల వీరా రెడ్డి ప్రొద్దుటూరు పట్టణం లోని కె. వి. ఆర్ ఆసుపత్రి లోని ఐసీయూ లో చికిత్స పొందుతున్నారు.వైసీపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెద్య%శీ% వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెద్య%శీ% లక్ష్మి ప్రసన్న లు బుధవారం సాయంత్రం పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబ



సభ్యులకు ధైర్యం చెప్పారు. సంబంధిత వైద్యులు డా. శ్రావణ కుమార్ రెడ్డి తో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి త్వరిత గతిన కోలుకునేటట్లు చేయాలని ప్రార్థించినట్లు రెద్య%శీ% దంపతులు తెలిపారు.

## కుప్పం నియోజకవర్గ టీడీపీ నాయకులతో భువనేశ్వరి భేటి

కుప్పం, సూర్య వాస్తవం:

టిడిపి అధినేత సతీమణి భువనేశ్వరి కుప్పం వచ్చిన సందర్భంగా కుప్పం నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 12వేలు మెజార్టీ వచ్చింది. కానీ 2019లో 10వేల ఓట్లే మెజార్టీ వచ్చిందన్నారు. మున్సిపాలిటీలోని 40 డివిజన్లలో మంచి మెజార్టీ వచ్చిన ఒక డివిజన్‌ను దత్తత తీసుకోవాలనుకుటుంన్నానన్నారు. వైసీపీ నాయకులు ఓటర్లను అనేక ప్రలోభాలకు గురిచేశారు. అయినా మేం కష్టపడి ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడుకున్నామన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూర్తిగా కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చంద్రబాబును ఓడించాలని ప్రయత్నం చేశాడని, కుప్పం కార్యకర్తలపై అక్రమంగా హత్యాయత్నం, హత్య కేసులు పెట్టి వేధించారు. మమ్మల్ని, ఓటర్లను బెదిరించాడు. మేం ఒకానొక స్థాయిలో నిరాశకు గురయ్యినప్పటికీ, తేరుకుని ఎన్నికల కురుక్షేత్రంలో గెలుపును సాధించాం. ఎమ్మెల్సీ శ్రీకాంత్ యువతను పెద్దఎత్తున ప్రోత్సహించి, పెద్దిరెడ్డి ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు మమ్మల్ని ముందుకు నడిపించారు. కుప్పం నియోజకవర్గం నారా వారి కుప్పంగా నిలబెట్టేందుకు మా



శాయశక్తులా పోరాడతాం..పార్టీని నిలబెడతామన్నారు. కుప్పం మున్సిపాలిటీకి రూ.250కోట్లు చంద్రబాబు శాంక్షన్ చేశారు. కుప్పం ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టోను చంద్రబాబు తప్పకుండా త్వరగా అమలు చేస్తారని అన్నారు. గతంలో మహిళలు బయటకు రాలేదు..కానీ 2024 ఎన్నికల సమయంలో ఊహించని రీతిలో మహిళలు రోడ్లపైకి వచ్చి పార్టీకోసం పనిచేశారు...చంద్రబాబును గెలిపించారు. ఇదే స్ఫూర్తిని రానున్న కాలంలో కొనసాగించి పార్టీని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## అన్నికోణాల్లో విచారిస్తున్నాం.. కాల్ డేటా, కాల్ డంప్‌ను తీస్తున్నాం

### -సీఐని విఆర్‌కు పంపి ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెండ్ చేశాం :జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

మదనపల్లె సూర్య వాస్తవం:

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఫైల్స్ దగ్ధం చేసిన ఘటనలో విచారణను వేగవంతం చేశామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు కానిస్టేబుల్స్ హరిప్రసాద్, భాస్కర్ లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. రాత్రి బీట్ సెక్షన్లో ఉన్న ఈ ఇద్దరు కానిస్టేబుల్స్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంటలు చెలరేగితే ఆ ఘటనను ఉన్నత స్థాయి అధికారులకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించడంతో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా సీఐ వల్లి బషు జరిగిన సంఘటనను వెంటనే డిఎస్పి, ఎస్పి దృష్టికి తీసుకెళ్లకపోవడంతో అతన్ని విఆర్ కు పంపుతూ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. విచారణ తీరుపై మాట్లాడుతూ సంఘటన జరిగిన రోజునుంచే సంఘటన పరిసరాలు డిస్టర్బ్ కాకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మూడవ వ్యక్తి లోనికి రాకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నా మన్నారు. వేలిముద్ర నిపుణులు, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ టీం, విద్యుత్ శాఖ, ఫైర్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరిని ఇన్వాల్వ్ చేసి జరిగిన సంఘటనపై ఆరా తీశామన్నారు. దీంతోపాటు భవనానికి వైరింగ్ చేసిన ప్రైవేటు వ్యక్తులను కూడా తీసుకొచ్చి సంఘటన ఏవిధంగా జరిగింది అన్న కోణంలో కూడా విచారణ చేసినట్లు ఎస్పి తెలిపారు. అంతేకాకుండా కార్యాలయంలోని సీసీ కెమెరాలతో పాటు బయట ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి అందులో ఉన్న అవసరమైన ఫుటేజీలను సేకరించామని వివరించారు. సంఘటనతో సంబంధం ఉండే అవకాశం ఉందన్న అనుమానం కలిగిన 30 నుంచి 35 మందిని ఇప్పటికే విచారించామని, విచారణ త్వరలోనే తుదిదశకు చేరుకుంటుందని తెలిపారు. కాల్‌డేటాలు తీసుకున్నామని, సంఘటన జరిగిన రాత్రి ఈపరిసర ప్రాంతాల్లో ఎవరెవరు ఉన్నారన్న కోణంలో కూడా దర్యాప్తు చేశామన్నారు. ఆరోజు రాత్రి విధుల్లో ఉన్న సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ బీరువాలో ఇంజన్ ఆయిల్ దొరికినట్లు వచ్చిన వార్తలపై విలేకరులు ప్రశ్నించగా అతని బీరువాలో ఇంజన్ ఆయిల్ ఉన్న మాట వాస్తవమేనని అయితే అతను తన బైక్‌కు వేసుకునేందుకు తెచ్చుకున్నట్లు తమకు తెలిపారన్నారు. కార్యాలయంలో ముఖ్యమైన ఫైళ్లను మాయంచేసి ఆతరువాత అవి ప్రమాదంలో కాలి పోయినట్లు సృష్టించేందుకు కార్యాలయానికి నిప్పు పెట్టారన్న వదంతులు వినిపిస్తున్నాయని విలేకర్లు అడగ్గా అసలు అందులో ఏయే ఫైల్స్ ఉన్నాయి.. వాటి ప్రభావం ఎంత అనేది కదా ముందు తెలియాల్సింది. కాలుతున్న 700 ఫైల్స్‌ను ఆ శాఖ అధికారులకు అందజేశామని, ఆ ఫైల్స్ యొక్క తీరు, వాటి ప్రభావాన్ని అంచనా వేసిన తరువాతనే ఏస్థాయిలో నేర తీవ్రత ఉందో నిర్ధారణ కు రావచ్చన్నారు. ఇన్వెస్టిగేషన్లో ప్రతి చిన్న అంశాన్ని వదలకుండా లోతుగా, సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే ఈ కేసును పూర్తి చేస్తామని ఎస్పి తెలిపారు.



## “ఆడు జీవితం” గురించి ఆ నాస్తికుడు తెగ బాధపడిపోయాడు

కడప బ్యూరో సూర్యవాస్తవం:

సోషల్ మీడియాలో నిత్యం ఇతర మతాలను విమర్శిస్తూ ఉండే ఓ నాస్తికుడు పాపం ఈ మధ్యే విడుదలైన “ఆడు జీవితం” సినిమా విషయంలో తెగ బాధ పడ్డాడు. అతని బాధ ఏమిటంటే... “సినిమాలో పీడితుడు కేరళా ముస్లిం. పీడించేవాళ్లంతా అరబ్బు ముస్లిమ్స్. ఇద్దరూ అల్లాహ్ నే పూజిస్తారు. మాటకు ముందూ, మాటకు వెనుకా ‘ అల్హమ్ దులిల్లా ‘, ‘ అల్లాహ్ హు అక్బర్ ‘ అంటూనే ఉంటారు. అన్నిటికీ దేవుడ్ని తలుచుకుంటూనే ఉంటారు. కానీ సాటి మనిషని, సాటి మతస్తుడనీ ఎక్కడా కనికరం చూపించరు”... ఇలా చెప్పుకొచ్చి అతను తేల్చిన విషయం... “సాటి మనిషికి దక్కాల్సిన గౌరవాన్ని మతం పేరుతో తిరస్కరించే పీడకులే. తమ దేశాలనే మతానికి అంకితం ఇచ్చి 21 వ శతాబ్దంలో కూడా బానిసత్వం, రాచరికం, వారసత్వాలను కొనసాగిస్తున్న మధ్యయుగ మూరు?లే”. కామెంట్లను బ్లాక్ చేసుకుని తనకు కన్వీనియంట్ గా ఉండేలా రాసుకున్న అతని వ్యాసంలో, అతని కామెంట్లలో అరబులందర్నీ అలా మూరు?లుగా మార్చేసింది ఇస్లాం మతమే అన్నది అతని వాదన. వాస్తవానికి, అరబ్ దేశాలకు వలసలు వెళ్ళి డబ్బు సంపాదించుకుని రావటం అన్న ప్రక్రియ సుమారు 1980 ల నుండి ప్రారంభమైంది. అలా సంపాదించు కోటానికి సౌదీ, గల్ఫ్, కువైట్ జిద్దా వగైరా అరబ్ దేశాలకు వెళ్లిన వారిలో డ్రైవింగ్, టెక్నికల్ వర్క్, ఎలెక్ట్రికల్ వర్క్, ఏ.సీ. మెకానిక్ వగైరా ఏదో ఒక నైపుణ్యంతో కనీస డిగ్రీ అర్హత కలిగి వెళ్లిన వారి నుండి మొదలుకుని ఇంజినీరింగ్, డిప్లొమా, ఏం.బీ.బీ.ఎస్ వగైరా కోర్సుల ద్వారా పెద్ద ఉద్యోగాలు చేసి లక్షల రూపాయలు సంపాదించుకుని భారత దేశానికి తిరిగి వచ్చినవారు అనేక మంది ఉన్నారు. అయితే అలా అరబ్ దేశాలకు వలసలు వెళ్లే వారిలో అసలు చదువు సంధ్యలు లేక కేవలం లేబర్ పనుల కోసం వెళ్లే వారు కూడా ఉన్నారు. వారు పడే అవస్థలు ఆ సినిమాలో చూపినట్టుగానే చాలా హీనంగానూ దారుణంగానూ ఉంటుంది. అలా చదువు సంధ్యలు లేని వారు అసలు అరబ్ దేశాల వరకు వెళ్లకుండానే భారతదేశంలో ఏజెంట్ల చేతిలో మోసపోతుంటారు కూడా. ఇక నేను నా జీవితంలో అరబ్ దేశాల్లో పనుల కోసం వెళ్లిన వారిలో నా నా అవస్థలు పడి సంపాదించుకుని ఈ దేశానికి వచ్చిన వారినీ చూశాను.

అంతేకాక, తమకు పనిచ్చిన అక్కడి అరబ్బు యాజమానుల ఔదార్యం, వారు చూపిన ప్రేమకు, ఆప్యాయతకు ఆకర్షితులై వారు పాటించే ధర్మమైన ఇస్లాంను స్వీకరించి భారత దేశానికి వచ్చిన ఎందరో హిందూ, క్రైస్తవ మిత్రులను కూడా నేను కలిసి మాట్లాడి ఉన్నాను. అప్పుడు నాకు మొత్తం అరబ్బులంతా (ఆ నాస్తికుడు ఊహించుకుంటున్నట్టు) క్రూరత్వం కలిగిన మధ్య యుగపు మూరు?లు కాదన్న విషయం అర్థమైంది. మరి అరబ్బులంతా అల్లానే పూజిస్తారు. మాటకు ముందూ,




మాటకు వెనుకా ‘అల్హమ్ దులిల్లా’, ‘ అల్లాహ్ హు అక్బర్’ అంటూనే తమ దగ్గరకు లేబర్ పని చేసుకునే వారిని హీనంగా చూడటం దేనికి? అంటే ఇస్లాం వారిని అలా మార్చేసిందా? మతాన్ని విమర్శించటానికి ఏ మాత్రం సందు దొరికినా ఆవేశంగా మాట్లాడేసే నాస్తికులు కాస్త అరబ్బుల గత చరిత్ర కూడా గమనించాలి. నేడు ప్రపంచంలోనే లెక్క లేనంత డబ్బు, బంగారాలలో మునిగి తేలుతున్న అరబ్బులు సుమారు 1400 సం.ల క్రితం కనీస నాగరికత అంటే ఏమిటో కూడా తెలీని మూరు?లుగా బ్రతికేవారు. మద్యం, వ్యభిచారం, జూదం, నగ్నత్వం వారిలో అతి సామాన్య విషయాలు. చిన్న చిన్న విషయాలకే సంవత్సరాల తరబడి యుద్ధాలు చేసుకుని చంపుకునే అనాగరికులు. ఆడ పిల్లలు పుడితే సజీవంగా మట్టిలో పూడ్చిపెట్టేసేంత అజ్ఞానులు.

కానీ, ప్రవక్త ముహమ్మద్ ఆవిర్భావం తరువాత ప్రపంచానికే ఉత్తమోత్తమ నైతిక విలువలు నేర్పే ఉన్నత వ్యక్తిత్వం కలవారిగా తీర్చిదిద్దబడ్డారు. ఇస్లాం ప్రవక్త చేసిన ఖురాన్ బోధల ద్వారా వారిలో వర్గతత్వం, జాత్యాహంకారం, అంటరా నితనం, ఉచ్చనీచ నిమ్నోన్నతా భావాలు లాంటి జాఢ్యాలు తీవ్రంగా ఖండించబడ్డాయి. మానవులంతా ఒకే జంట సంతానం. అటువంటప్పుడు జాతి పరంగా గానో, వర్గం పరంగానో, రంగు పరంగానో ఒకరు ఎక్కువా కాదు, ఒకరు తక్కువా కాదని, సృష్టికర్త అయిన దేవుడు మానవులను అనేక జాతులుగా, తెగలుగా సృష్టించింది కేవలం ఒకరికొకరు పరిచయం చేసుకోవటానికి మాత్రమే అని, దేవుని దృష్టిలో ఎవరైనా గొప్ప వానిగా ఎంచబడేది అతని జాతిని బట్టో, రంగును బట్టో, వంశాన్ని బట్టో కాదు, అతని ప్రవర్తనను బట్టి మాత్రమే అని ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ చేసిన బోధల ప్రభావం ఇప్పటికీ మక్కాలో నల్లవారు, తెల్లవారు అనే బేధం లేకుండా ఒకే వరుసలో నిలబడి ఒకరికొకరు భుజం కలిపి చేసే ఆరాధనలో కనపడుతూనే ఉంటుంది. ఆధ్యాత్మిక రంగంలో ఎదగటమే కాక, విద్యా, వైజ్ఞానిక రంగాలలో సైతం ఎన్నో కొత్త ఆవిష్కరణలు చేశారు అరబ్బు ముస్లిములు. ఇదంతా అరేబియా దేశపు చరిత్ర తెలిసిన వారికి ఎరుకే. అయితే క్రమేణా కాలం మారుతూ వచ్చింది. ప్రవక్త ముహమ్మద్ పరిచయం చేసిన ఇస్లాం ద్వారా ఉన్నత నాగరిత, మానవతా విలువలు నేర్చిన అరబ్బులు నివసించే ఆ ఎడారి దిబ్బల క్రింద లిక్విడ్ గోల్డ్ గా పిలువబడే క్రూడాయిల్ ఊటలు, గ్యాస్ నిల్వలు బయట పడటంతో ప్రపంచంలోనే వారు అత్యధిక ధనవంతులుగా మారిపోయారు. క్రమేణా చాలా మందిలో ధనం తాలూకు అహంకారం కూడా పెరిగిపోయింది. అలాంటి వారు పైకి అల్లాహుఅక్బర్, అల్హందులిల్లాహ్ లాంటి పదాలు పలుకుతున్నప్పటికీ, నమాజ్ చేస్తున్నప్పటికీ వారికి వచ్చిపడిన కోట్ల రూపాయల ధనం కారణంగా వారిలో ఇస్లామియా విలువలు సన్నగిల్లిపోయి, సోకాల్డ్ ముస్లిములుగానే మిగిలిపోయారు. ఇతర దేశాల నుండి లేబర్ పనుల కోసం వచ్చిన వారిని హీనంగా చూసేవారంతా ఇదిగో ఇలా డబ్బు మదంతో అహంకారం తలకెక్కిన అరబ్బులే. వీరు పాల్పడే దుశ్చర్యలు, దారుణాలు లెక్క లేనివి. ఒకప్పుడు అనాగరికులుగా ఉన్న అరబ్బులను ఉన్నత నాగరికులుగా మార్చింది ఇస్లాం అయితే... వారు నేర్చుకున్న నాగరికతను, నైతిక విలువలను మర్చిపోయేలా చేసి, వారిలో అధిక శాతం మందిని అహంకారులుగా మార్చేసింది మటుకు ఇస్లాం కాదు! వారికి అమాంతంగా వచ్చి పడిన బిలియన్ల కొద్దీ డబ్బే! ఈనాడు వారిలో అధికశాతం మంది డబ్బుతో జల్సాలు చేస్తూ, వారి వద్దకు పనుల కోసం వెళ్లిన వారి పట్ల ప్రదర్శిస్తున్న అహంకారానికి కారణం వారు ఇస్లాం ధర్మాన్ని పాటించటం కాదు! కానీ, వారు ఇస్లాంను నామ మాత్రంగా ఫాలో కావటమే!! కానీ వారిలో కోట్లకొలది డబ్బున్నప్పటికీ ఇస్లాం తాలూకు బలమైన ప్రభావం కారణంగా ధనం తాలూకు అహంకారం తలకెక్కకుండా ఉన్న ఉత్తములు సైతం అరబ్బుల్లో చాలా మంది ఉన్నారన్నది ఒప్పుకోవాలి. ఉదాహరణకు నాస్తికుడైన కార్ల్ మార్క్స్ రచించిన ‘కమ్యూనిజం’ మంచిదే. కానీ, అదే కమ్యూనిజం కారణంగా కమూనిస్ట్ రాజ్యాలైన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ రష్యా మరియు చైనాల్లో మిలియన్ల కొద్దీ ప్రజలు చంపబడ్డారు.

నాస్తిక దేశాల్లో జరిగిన ఈ దౌర్జన్యాలకు కారకులు ఎవరో మత ఉన్మాదులు కారు. స్టాలిన్, లెనిన్, మావో, పోల్ పాట్ వగైరా నాస్తిక లీడర్లే. ఈ విషయం తెలియాలంటే చదవాల్సిన పుస్తకం–“ద బ్లాక్ బుక్ ఆఫ్ కమ్యూనిజం”. చరిత్రలో అతిపెద్ద జనహననాలు సాగించిన హిట్లర్, సోవియట్ నియంత జోసెఫ్ స్టాలిన్ల కంటే ‘మావో’ అధిగమించాడు. 1958–62 సం.ల మధ్య మావో జెడాంగ్ ప్రవేశ పెట్టిన “గ్రేట్ లీప్ ఫార్వర్డ్ పాలసీ” కారణంగా చైనాలో 45 మిలియన్ల మంది చంపబడ్డారన్న విషయం ఎంత మందికి తెలుసు? ఈ పరిణామాలను బట్టి కమ్యూనిజం తీవ్రవాదాన్ని నేర్పుతుందనో, నాస్తికత్వం కారణంగా మనుషులు మృగాలుగా మారిపోతారనో తీర్మానించవచ్చా? కాబట్టి దుర్మార్గులు, మూరు?లు, దౌర్జన్య పరులు ఆస్తికుల్లోనే కాదు!నాస్తికుల్లోనూ ఉంటారు. ఆస్తికుల్లో కొందరు ప్రదర్శించే మూర?త్వానికి కారణం వారు కలిగి ఉన్న మతం అని తీర్మానించటం అన్నది బోడి గుండుకు, అరికాలికి ముడెట్టేయటం లాంటిదన్న మాట. ఏ మతమూ మనిషిని మూరు?నిగా, తీవ్రవాదిగా మార్చదు. కానీ కొందరు ఉన్మాదుల అతివాదం కారణంగా, వారి ఛాందస భావాల కారణంగా వారు మతోన్మాదులుగా మారుతుంటారు. కానీ ఆస్తికుల్లో అలాంటి కొందరు ప్రదర్శించే మతోన్మాదాన్ని పట్టుకుని మొత్తం మత వ్యవస్థనే విమర్శించటం “నాస్తికోన్మాదం” అనిపించుకుంటుంది.

## టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కదిరి జూలై 24 సూర్య వాస్తవం

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ ఉచిత శిక్షణ తరగతులలో అన్ని సబ్జెక్టులు



బోధిస్తారని నిర్వాహకులు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో డిఎస్సీ, టెట్ అభ్యర్థులకు ఉచితంగా ఏర్పాటుచేసిన ఈ శిక్షణ తరగతులను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత శిక్షణా తరగతులకు హాజరు కావాలనుకున్న డీఎస్సీ, టెట్ అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం యం,నాగేష్ 900 0034688 సెల్ నెంబర్ కు ఫోన్ తమ పేర్లను ఈనెల జులై 31వ తేదీ లోగ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఉచిత శిక్షణ కేంద్రం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## చిన్నపాటి ఘర్షణ..

### ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్ మృతి

బంగారుపాళ్యం సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మహ సముద్రం టోల్గేట్ వద్ద మంగళవారం దారుణం చోటు చేసుకుంది.



ఓ డ్రైవర్ మరో డ్రైవర్‌ను బస్సు తొక్కించి చంపాడు. సుమారు కిలోమీటర్ దూరం వెళ్లడంతో మృతదేహం ఛిద్రమైన పరిస్థితి చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి విజయవాడ వెళుతున్న బస్సులు రెండు మహాసముద్రం టోల్గేట్ వద్ద వరుసకుంటూ వెళ్లి ఓ బస్సు అద్దం మరో బస్సుకు తగిలింది. దీంతో రెండు బస్సుల డ్రైవర్లు టోల్గేట్ ఎదుట ఘర్షణ పడ్డారు. టోల్గేట్ పాయింట్ వద్దకెళ్లాక మరోసారి రెండు బస్సులు ఆపి గొడవపడ్డారు. మాటమాట పెరిగింది మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్ డ్రైవర్ సుధాకర్ రాజు బస్సు దిగి శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు ఎదుట నిలబడి మాట్లాడుతుండగా శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ శ్రీనివాసరావు కోపంతో అతడి వైపు నుంచి అతడి పైనుంచి బస్సులు పోనించి సుమారు కిలోమీటర్ దూరం వెళ్ళాడు. దీంతో సుధాకర్ రాజు శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు కింద చిక్కుకోగా ఆ బస్సు సుమారు కిలోమీటర్ వెళ్లడంతో సుధాకర్ రాజు దుర్మరణం పాలయ్యాడు. గుర్తుపట్టలేనంతగా ఆయన మృతదేహం చితికిపోయింది శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ శ్రీనివాస్రావ్ ది గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని పాత రెడ్డిపాలెం కాగా ఆయన పొన్నూరులో స్థిరపడ్డాడు. వారం రోజుల నుంచి ఆయన మార్నింగ్ స్టార్ బస్సు డ్యూటికి వెళ్తున్నారు. నిందితుడు శ్రీనివాసరావు విజయవాడ అయ్యప్ప నగర్ ఎనమలకు రోడ్డుకు చెందిన వాడు కాగా అతని పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. శ్రీకృష్ణ ట్రావెల్స్ యాజమాన్యాన్ని సైతం పోలీసులు పిలిపించి విచారిస్తున్నారు.

## నరసాపురం ఎంపీడీవో మృతికి నిరసన

దువ్వూరు,సూర్య వాస్తవం :

తూర్పు గోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు పలువురి వేదింపులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని అందుకు



నిరసనగా దువ్వూరులో పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిరసన తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఎంపీడీవో సుగుణశ్రీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ సూపరింటెండెంట్ నాగేంద్రబాబు ఏపీవో డాక్టర్ వసంత కుమార్ ఈసీ ఇందిరా ప్రియాంక ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈచర్ వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

బంగారుపాలెం సూర్య వాస్తవం న్యూస్ జూలై 24

చిత్తూరు జిల్లా,బంగారుపాల్యంమండలం, మార్కెట్ యార్డ్ సమీపమున ఈచర్ వాహనము డీ కొని టీవీఎస్ వాహనము లో పలమనేరు మండలం బొమ్మి దొడ్డి గ్రామానికి చెందిన ఎన్. గోవింద రెడ్డి వయస్సు 69 సం తండ్రి( లేట్ )చెంగారెడ్డి అను అతను తన కుమార్తె బంగారుపాళ్యం మండలం కల్లూరు పల్లి గ్రామానికి చెందిన రేణుక ఇంటికి బుధవారం వెలుచుండగా ప్రమాదం జరిగినది. గాయపడిన వ్యక్తిని బంగారు పాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళే సరికి చనిపోవడం జరిగినది. బుధవారం సాయంత్రం పోస్టుమార్టం అనంతరం బొమ్మి దొడ్డి గ్రామానికి చెందిన వారి బంధువులకు శవాన్ని పోలీసులు అప్పజెప్పడం జరిగింది. ఈ కేసును బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లికార్జున్ దర్యాప్తు చేశారు



# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేస్తాం. కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ ఉపాధ్యక్షులు ఎం జయశంకర్

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ జూలై 24.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం బంగారుపాలెం మండలం కీరమంద గ్రామానికి చెందిన మాల మహానాడు రాయలసీమ ఉపాధ్యక్షులు ఎం. జయ శంకర్ మాట్లాడుతూ, తిరుపతి వేదికగా యూత్ హాస్టల్లో సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ విషయంగా అత్యున్న న్యాయస్థానం ఐదు మంది న్యాయమూర్తుల ధర్మాసనం చే రాజ్యాంగపరంగా ఉమ్మడి రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని తీర్పునిచ్చారు. అయినా కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ వర్గీకరణ చేస్తామని హామీల మీద హామీ ఇస్తున్నారు. ఇక మన ఆంధ్ర రాష్ట్రంలో ఒక అడుగు ముందుకు వేస్తే చంద్రబాబు నాయుడు జిల్లాల వారి వర్గీకరణ చేస్తామని చెప్పడంపై నిరసన తెలుపుతూ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం గనుక దానిపై ఎలాంటి చర్యలు గైకొన రాదనితెలుపుతున్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు విషయంలో 41 సి ఆర్ పిసిని అమలుపరచడం మూలాన నిందితులు స్టేషన్ బెయిల్ పొంది మరిన్ని నేరాలకు వారిని పురిగొల్పుతుంది. ఎస్సీ ఎస్టీ కేసుల్లో 41 సి ఆర్ పి సి ని అమలు పరచరాదు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడెన్స్ ఇచ్చిన మన రాష్ట్రం అమలు చేస్తుంది. వెంటనే ఈ అమలను ఆపివేయాలి. గత ప్రభుత్వం పదివేల ఎకరాల దళితుల సాగుభూముల్ని జగనన్న ఇండ్లకు తీసుకున్నది. దానికి ప్రతిగా ఎస్సీ ఎస్టీలకు భూములను చూపాలి. గత ప్రభుత్వ పాలనలో రద్దయిన 27 పథకాలను పునరుద్ధరణ కావించాలి. ప్రధానంగా సబ్ ప్లాన్ నిధుల




దుర్వినియోగంపై విచారణ జరిపి దాని కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలి. స్టాండ్ ఆఫ్ ఇండియా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలి. నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. దళితులపై జరిగిన అక్రమ కేసుల జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరుకు హామీ ఇచ్చారు. దళిత వర్గాల పట్ల వివక్ష లేకుండా దళితులకు 50




సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలి. రాష్ట్రంలోనూ జిల్లాల్లోనూ మండలాల్లోనూ విజిలెన్స్ అండ్ మ్యానిటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన పదివేల షాపు రూముల్లో ఎస్సీ ఎస్టీ కోటా ప్రకారం ఎస్సీ ఎస్టీలకు రావలసిన వాటా ప్రకారం దళిత వర్గాలకు మంజూరు చేయాలి. ప్రస్తుతం వీటన్నిటిపై ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అనుభవిస్తున్నారు. ఈ విషయాన్ని వెంటనే ఖండించాలి. ఈ సమస్యలపై మాల మహానాడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాక వీటిపై పట్టించుకోకపోతే ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యనమల సుదర్శన్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు గుండా మనోహర్, రాయలసీమ విద్యార్థుల అధ్యక్షులు నరేష్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మల్లెల మోహన్ తదితరులు పాల్గొన్నారు

### మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పత్రాల దగ్ధంపై

# సమగ్ర దర్యాప్తు చేయాలి

–టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ డిమాండ్

–మదనపల్లి పుంగనూరు రోడ్డులో, హార్సిలీ హిల్స్ కింద 60 ఎకరాలు ఆర్డీఓ మురళి స్వాహా

మదనపల్లి, సూర్య వాస్తవం:

మదనపల్లె పుంగనూరు రోడ్డులో డికెటి స్థలంలో మాజీ ఆర్డీఓ మురళి సహకారంతో ఓ పెట్రోల్ బంకు ఓనర్ తోకలిసి మూడున్నర ఎకరాల భూమిలో ప్లాట్లు వేసి అమ్మకం, మరో ఒకటిన్నర ఎకరా బినామి పేర్లుతో స్వాహా చేసాడని, ఆర్డీఓ మరళి పర్యాటక కేంద్రం అయిన హార్సిలీ హిల్స్‌లో గెస్ట్ హౌస్, మురళి అల్లుడు హార్సిలీ హిల్స్ కింద 60 ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమంగా పొందడం పైన విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం నిమ్మనపల్లె సర్కిల్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పత్రాల దహనం పైన సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. పెద్ద ఎత్తున 22ఎ ఫైల్స్ దహనం జరిగిందనే వాస్తవాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో దీనికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన అనుచరులే కారణమని ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అనుచరులతో ప్రభుత్వ భూములు గుర్తించి వాటిని బినామి పేర్లుపైకి మార్చడం జరిగిందని ఆరోపించారు. మదనపల్లి బైపాస్ రోడ్డులో కోట్లు విలువైన ఇరిగేషన్ చెక్ డ్యాం ధ్వంసంచేసి పెద్దిరెడ్డి భార్య స్వర్ణలత పేరుమీదకు మార్చడంలో కొందరు వ్యక్తులు కీలకపాత్ర పోషించారని అన్నారు. పెద్దిరెడ్డి బినామి మాధవరెడ్డి ఇంటిలో మూడు సంచులలో కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారని, ఇంక పుంగనూరు ప్రాంతంలో రెండు వేల ఎకరాలు, మదనపల్లి నియోజకవర్గంలో వెయ్యి ఎకరాలు పెద్దిరెడ్డి, వారి అనుచరుల ఆధీనం వున్నాయని ఆరోపించారు. పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే




ఇలాంటివి ఎన్ని, ఎక్కడ వున్నాయో అని ప్రశ్నించారు. సిటిఎం ప్రాంతానికి చెందిన మంత్రి అనుచరుడు, పిఏగా చలామణి అవుతున్న వ్యవసాయాధారిత, మున్సిపాలిటీలో కీలక స్థానంలో ఉన్న వ్యక్తి, మదనపల్లి ప్రాంతంలో భూముల గుర్తింపు, వాటి బదలాయింపులో లోతైన పాత్ర వుందని, సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. కిషోర్ కుమార్ రెడ్డి అప్పటి పోరాటంతో వైసిపి వారి కబ్జాల నుండి కాపాడటం జరిగిందని అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం కీలక పాత్రపైన సమగ్ర దర్యాప్తు అవసరం అన్నారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటు మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ భాష, గణేష్, నసీబ్ పిల్లి రవి పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

రాయచోటి సూర్య వాస్తవం:

రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను నూతన ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్ టిఏ)రాష్ట్ర బాధ్యులు రెడ్డి రమేష్,కొండూరు శ్రీనివాసరాజులు డిమాండ్ చేశారు.బుధవారం వారు ఎన్‌టిఏ నేతలతో కలిసి విజయవాడలో మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీని కలిసి పలురకాల ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉ ద్యోగ ఉపాధ్యాయులకు అత్యంత ఇబ్బందికరంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.అలాగే 12వ పిఆర్సి అమలయ్యేలోగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని,117 జీవోను రద్దు చేయాలని,ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.అదేవిధంగా ఎంటిఎస్ ఉపాధ్యాయులకు రావాల్సిన 12 నెలల జీతభత్యాన్ని వెంటనే మంజూరు చేయాలని,ప్రతి ఉ న్నత పాఠశాలకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఇవ్వాలని కోరారు.అలాగే నాడు–నేడు పనుల్లో జరిగిన కార్పొరేట్ అవకతవకలకు ప్రధానోపాధ్యాయులను బాధ్యులుగా చేయరాదని,కేజీబీవీ ఉపాధ్యాయులకు



ఎంటిఎస్ ను అమలు చేయాలన్నారు.అంతేగాక ఇటీవల మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ అయిన ఉపాధ్యాయులు తిరిగి మైదాన ప్రాంతానికి వచ్చేలా అనుమతించాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపి ప్రభుత్వం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ రామకృష్ణను కోరినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌టిఏ నాయకులు జయచంద్ర నాయుడు,భాస్కర్ నాయుడు,ఏబి రామకృష్ణంరాజు, నల్లమల రామాంజులు,కొండూరు మురళీమోహన రాజు, కులశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏజీ గార్డెన్ ప్రజలు చేసిన పాపం ఏమిటి!!

3000 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల గాని లేదంటే సిగ్గుచేటు

- కాలనీ ఏర్పాటయ్14 సంవత్సరాలు అవుతున్న తాగడానికి గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నారా

- సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్ నాయక్

అన్నమయ్య సూర్య వాస్తవం:

ఏజీ గార్డెన్ ప్రజలు చేసిన పాపం ఏమిటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



విశ్వనాథ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏజీ గార్డెన్ ప్రజలతో సమస్యలను తెలుసుకున్నారు. వీరు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి నడిబొడ్డుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏసీ గార్డెన్లో దాదాపు 14 సంవత్సరాలుగా 3000 మంది జనాభా నివాసం ఉంటూ కూలినాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ప్రజలకు ఇప్పటివరకు ఎందుకు ఆ ప్రాంత ప్రజలకు తాగడానికి గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేని స్థితిలో ఉన్నారో పాలకవర్గాలు చెప్పాలని కనీసం చదువుకోవడానికి ఒక్క ప్రభుత్వ పాఠశాల అయినా, ఒక్క ప్రభుత్వ అంగనవాడి సెంటర్ అయినా ఎందుకు ఇవ్వలేకపోయారు అని ఏసీ గార్డెన్ ప్రజలు చేసిన పాపం ఏమిటని నిలదీశారు. మునిసిపల్ అధికారులు పంచాయతీరాజ్ పైన పంచాయతీరాజు వారు మునిసిపల్ పైన ఒకరినొకరు ఈ ప్రాంతం మాకు సంబంధం లేదు అంటూ గత 14 సంవత్సరాలుగా కాలయాపన



చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతానికి ఒక్కొక్క ఇంటికి రెండు డ్రమ్ములు చొప్పున నీటిని నింపుతూ పదిరోజులకు ఒకసారి ఆ నీటినే వాడుకోవాలని చెప్పడం దూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయుడు కాలనీ వరకు వచ్చినటువంటి వెలుగులు ప్రాజెక్టు త్రాగునీటి పథకాన్ని ఏసీ కార్డెన్ వరకు పైప్లైన్ తీసుకువెళ్లి శాశ్వత నీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఏసీ గార్డెన్ ప్రజలకు సమస్యలను పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

ఎస్పీ హామీతో లాయర్ల సమ్మెను విరమణ

కదిరి, జూలై 24,సూర్య వాస్తవం

కదిరిలో ఇటీవలే లాయర్ రామస్వామి నాయుడుపై ఓ భూ వివాద కేసులో దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ ఎన్ విష్ణు హామీ న్యాయవాదులు తమ దీక్షలను విరమించారు. విష్ణు బార్ అసోసియేషన్ సభ్యులతో బుధవారం చర్చలు జరిపి హామీ ఇవ్వడంతో లాయర్లు సమ్మె విరమింప చేశారు. గత వారం రోజులుగా దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని కదిరిలో రామస్వామి నాయుడు తో కలిసి లాయర్లు రిలే దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే . మూడు రోజుల క్రితం జిల్లా ఎస్పీ ని కదిరి లాయర్ల బార్ అసోసియేషన్ సభ్యులు కలిసి దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కేసు పై జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ప్రత్యేకంగా తీసుకొని ఈ కేసు పై ప్రత్యేక విచారణ చేపట్టారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లా అదనపు ఎస్ పి ఎన్ విష్ణు గారు కదిరికి వెళ్లి రిలే దీక్షలో చేస్తున్న లాయర్లు,బాధితుడు లాయర్ రామస్వామి నాయుడుతో సామరస్యంగా చర్చలు జరిపారు. చట్టపరంగా తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో లాయర్లు ఈ సమ్మెను విరమింప చేశారు.



## అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిఓ

పిల్లలకు నాసిరకం ఆహారం పెడుతున్నారని అధికారులపై మండిపాటు

ఇలాగే ప్రవర్తిస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తానని హెచ్చరిక

శాంతిపురం జూలై 24 సూర్య వాస్తవం

శాంతిపురం మండలం కడపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం చిత్తూరు జిల్లా డిసిఓ టి.పద్మజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు మరుగుదొడ్లు, పాముల బెడద పిల్లలు సమస్యల ను చెప్పడంతో అందరితో కలిసి ముఖాముఖి చర్చించి సమస్యలను ఓపిగ్గా విని సాధ్యమైనంత తొందరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు ఇంగ్లీష్ టీచర్ లేదని చెప్పడంతో తాను కూడా ఇంగ్లీష్ టీచర్ నేనని మీకోసం ప్రతిరోజు జూమ్ సమావేశంలో ఇంగ్లీష్ పాఠాలు చెబుతానని పిల్లల



కష్టనష్టాలు తనకు తెలుసు అని చెప్పడంలో పిల్లలు చప్పట్లతో డిసిఓ ను అభినందించారు.

అనంతరం భోజనశాలను పరీక్షించి ముద్ద కట్టిన అన్నం, నీళ్ల సాంబారు, నాణ్యతలేని క్యారెట్టు, పరిమితి తక్కువగా ఉన్న కోడిగుడ్లు గుర్తించి వారిని హెచ్చరించారు.అలాగే ఆడిటోరియంలో రోడ్లను లైట్లు మరి ముఖ్యంగా మరుగుదొడ్లను పరిశీలించి అన్ని సమస్యలకు జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి పరిష్కార మార్గం చూస్తానని తెలిపారు.సుమారుగా



నాలుగు గంటలసేపు పిల్లలతో మాట్లాడి, పాఠశాల మొత్తం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిసిఓ, కార్యాలయ సిబ్బంది, రామకుప్పం ఇంచార్జ్ ప్రిన్సిపల్, పాఠశాల కమిటీ చైర్మన్, ఎంఎస్ పి నాయకులు దేవరాజు మాదిగ, దళిత ఉ ద్యమకారుడు బాలచంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిరు మూవీల్లో ఇంద్ర ట్రెండ్ సెట్టర్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ముందుంటుంది ఇంద్ర సినిమా. అప్పటివరకు ఫ్యాక్షన్ సినిమాలకు సెట్ కావు.. మాస్ కామెడీ సినిమాలకే మాత్రమే సెట్ అవుతాయి అన్న నోళ్లని ఈ సినిమాతో మూయించాడు మెగాస్టార్. దర్శకుడు బి.గోపాల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మించగా చిన్ని కృష్ణ కథను రాశాడు. 2002 జూలై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. దాదాపు ఆ రోజుల్లోనే రూ.55 కోట్ల షేర్ వసూలు చేసింది. చిరంజీవి కెరీర్‌లో అప్పటి వరకు లేనంత కలెక్షన్స్ ఇంద్ర తీసుకుని వచ్చింది. ఇంద్ర విడుదలైన సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఒక పండగ వాతావరణం ఏర్పడింది. ఇక ఆ రోజుల్లోనే రూ.2000 బ్లాక్‌లో పెట్టి అభిమానులు ఈ సినిమా చూశారంటే ఎంత ఇంపాక్ట్ చేసిందో అర్థంచేసుకోవచ్చు. ముఖ్యంగా మూవీలో వచ్చే షౌకత్ అలీఖాన్, మొక్కే కదా అని పీకేస్తే అనే డైలాగ్స్ అభిమానులను ఉర్రుతలు ఊగించాయి. అయితే ఈ సినిమా విడుదలై నేటికి 22 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా అభిమానులకు గుడ్ న్యూస్ తెలిపారు. ఈ సినిమాను మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆగష్టు 22న ఇంద్ర సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందులో సోనాలి బింద్రే, ఆర్తి అగర్వాల్ హీరోయిన్స్ గా నటించగా.. ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటించాడు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మించాడు.

## అక్షయ్ కుమార్ 'ఖేల్ ఖేల్ మే'

ఒకవైపు వరుస ఫ్లాప్‌లు ఎదుర్కొంటూనే తాజాగా మరో సినిమాను అనౌన్స్ చేశాడు బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్. ఆయన ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'ఖేల్ ఖేల్ మే'. ఈ సినిమాకు ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తుండగా.. కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో తాప్సీ పన్ను, వాణి కపూర్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్, ప్రగ్యా జైస్వాల్, ఫర్దీన్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించింది.




ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది అతిపెద్ద ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కి 'హలో' చెప్పండి! అంటూ పోస్టర్ కింద రాసుకొచ్చింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మూడు జంటల నేపథ్యంలో సాగే కామెడీ డ్రామా అని తెలుస్తుంది. ఈ చిత్రం 2016 ఇటాలియన్ కామెడీ థ్రిల్లర్ 'పర్ఫెక్ట్ స్ట్రేంజర్స్ కి రీమేక్. అయితే ఇండిపెండెన్స్ బరిలో ఇప్పటికే బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి కలిపి ఐదు సినిమాలు బరిలోకి దిగుతున్నాయి.




## జక్కన్న సినిమా అంటేనే టాప్

### హాట్ కామెంట్స్ చేసిన రామ్ గోపాల్ వర్మ

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29. గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు – ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి రాబోతుంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ సినిమాపై రాంగోపాల్ వర్మ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఓ ఇంటర్వ్యూలో ఎస్ఎస్ఎంబీ 29 అన్ని సినిమాలకు బాప్‌గా ఉ ండబోతుందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు వర్మ. దీని గురించి వర్మ మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ కోసం సాంకేతిక నిపుణుల బృందానికి అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నాడు. మహేశ్ బాబు, రాజమౌళి సినిమా మన ఊహలకు అందని విధంగా ఉండబోతుంద నుకుంటున్నానన్నాడు. ఎస్ఎస్ రాజమౌళి విజయం తెలుగు సినిమాకు సంబంధించినదని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అతడు గుజరాత్ వ్యక్తి అయినా.. తను అలాంటి సినిమాలనే తెరకెక్కించి అవే అత్యున్నత శిఖరాలను వెళ్లేవాడంటూ ఆకాశానికెత్తేశాడు జక్కన్న. ఈ కామెంట్స్‌తో ఎస్ఎస్ఎంబీ 29పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.



## ధనుష్ రాయన్ మూవీపై ఉత్కంఠ

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తోన్న క్రేజీ చిత్రాల్లో ఒకటి రాయన్, ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తోన్న ఈ మూవీలో టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న రాయన్ జులై 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ధనుష్ టీం ఇప్పటికే ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది. తాజాగా మేకర్స్ మరో స్టన్నింగ్ లుక్ విడుదల చేశారు. నుదుటన రక్తపు మరకలు, చెంపకు బ్యాండేజ్‌తో సీరియస్ అవతార్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నాడు ధనుష్. ఇక తమిళనాడు వ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ హాట్ కేక్‌లా మారిపోయాయి. కర్ణాటకలో ధనుష్ కెరీర్‌లో అత్యధిక థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతున్న సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన రాయన్ ఫస్ట్ లుక్‌తోపాటు ఎస్‌జే సూర్య పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఎన్టీఆర్‌తో డ్యాన్స్ చేయడం అంటే ఇష్టం

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఎన్టీఆర్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశారు. హిందీలో ఆమె నటించిన 'ఉలజ్' చిత్ర ప్రమోషన్లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమితాబ్ బచ్చన్, హృతిక్ రోషన్, విక్కీ కౌశల్ వీరిలో ఎవరితో డ్యాన్స్ చేయాలని ఉందని అడగ్గా.. తనకు ఎన్టీఆర్‌తో కలిసి డ్యాన్స్ చేయాలనుందని మనసులో మాట బయటపెట్టారు. ప్రస్తుతం ఆమె తారక్‌తో కలిసి 'దేవర'లో నటిస్తున్నాను. ఎన్టీఆర్‌తో కలిసి ఓ పాట షూటింగ్ పూర్తయింది. 'తారక్‌తో కలిసి ఓ పాటకు స్టెప్పులేశా. అతని దాన్స్ లో ఈజ్ బావుంది. ఎనర్జిటిక్ హీరో. అతని సపోర్ట్‌తో నేను కూడా అలవోకగా దాన్స్ చేశాను. అమ్మ మంచి దాన్సర్. నాకు కూడా దాన్స్ అంటే ఇష్టం. తారక్‌తో కలిసి స్టెప్పులేశాక మరింత ఉత్సాహం పెరిగింది. ఇప్పుడు రెండో పాట చిత్రీకరణ కోసం, ఆ సమయం ఎప్పుడొస్తుందా అని ఆతురతగా చూస్తున్నా' అని జాన్వీకపూర్ చెప్పారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆయన అభిమానులు, సినీ ప్రియులు ఎంతగా ఎ÷–జగైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనుండగా.. కీలక పాత్రలో శ్రీకాంత్‌లో నటిస్తున్నారు. శివ కొరటాల రెండు పార్టులుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.





## హార్దిక్ ను కెప్టెన్సీ నుంచి తొలగించడం ఆశ్చర్యం కలిగించలేదు

### భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా

హార్దిక్ పాండ్యాను టీ20ల్లో కెప్టెన్సీ నుంచి తప్పిస్తూ భారత జట్టు మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయం తనకు ఆశ్చర్యాన్ని కలిగించలేదని భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా అన్నాడు. క్రికెట్‌లో ఇలాంటివి జరుగుతూనే ఉంటాయని, నయా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఆలోచనా విధానాన్ని తాను అర్థం చేసుకున్నానని చెప్పాడు. హార్దిక్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాలా ముఖ్యమైన ఆటగాడని, అదనపు ఫాస్ట్ బౌలర్‌గా ఉపయోగపడతాడని నెహ్రా చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ వీడ్కోలు అనంతరం హార్దిక్‌కు కాకుండా.. సూర్యకుమార్ యాదవ్‌కు సారథ్య బాధ్యతలు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ20 కెప్టెన్సీపై తాజాగా ఆశిష్ నెహ్రా స్పందించాడు.

'హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. క్రికెట్‌లో ఇలాంటివి జరగడం సహజమే. హార్దిక్ టీ20 ప్రపంచకప్‌లో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు కొత్త హెడ్ కోచ్ వచ్చాడు. ప్రతి కోచ్, కెప్టెన్‌కి భిన్నమైన ఆలోచనలు ఉంటాయి. గంభీర్ ఆలోచనలు కూడా బిన్నంగా ఉంటాయి. కెప్టెన్సీపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, గంభీర్ కలిసి హార్దిక్‌తో మాట్లాడారనుకుంటున్నా. అలా మాట్లాడడం చాలా మంచిది. సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీ అనుభవం ఉంది. అతడు రాణిస్తాడని నమ్మకంగా ఉన్నా' అని అన్నాడు. 'హార్దిక్ పాండ్యా టీ20లు ఎక్కువగా, వన్డేలు తక్కువగా ఆడుతున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడు చాలా ముఖ్యమైన ప్లేయర్. హార్దిక్ జట్టులో ఉంటే అదనపు ఫాస్ట్ బౌలర్‌గా ఉపయోగపడతాడు. అతడు జట్టుకు సమతూకం తీసుకొస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ లేడనే విషయాన్ని గుర్తించుకోవాలి. హార్దిక్ విషయంలోనే కాదు మ్యాచ్‌లు ఎక్కువగా ఉన్నప్పుడు జట్టులో మార్పులు జరుగుతాయి. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ కూడా కెప్టెన్‌లుగా పనిచేశారని గుర్తుంచుకోవాలి' అని ఆశిష్ నెహ్రా చెప్పుకొచ్చాడు. గుజరాత్ టైటాన్స్‌కు నెహ్రా హెడ్ కోచ్‌గా ఉన్నాడు. వచ్చే సీజన్ లోగా టైటాన్స్‌తో అతడు తెగదెంపులు చేసుబోతున్నాడని సమాచారం.



## రోహిత్ శర్మ ఇకపై ఆడొద్దు

### మాజీ క్రికెటర్ కృష్ణమ్మాచారి శ్రీకాంత్ విమర్శలు

టీమ్ ఇండియా కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఇటీవల రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి గురించి చెప్పిన మాటలతో.. భారత అభిమానులు సంతోషంలో మునిగిపోయారు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు వన్డే క్రికెట్ ఎప్పటి వరకు ఆడగలరో గౌతమ్ గంభీర్ చెప్పిన సంగతి తెలిసిందే. వీరిద్దరు ఫిట్‌గా ఉంటే %ాణ×% ప్రపంచ కప్ 2027 వరకు ఆడతారంటూ ప్రకటించాడు. అయితే, గౌతమ్ గంభీర్ ఈ ప్రకటనతో మాజీ క్రికెటర్ కృష్ణమ్మాచారి శ్రీకాంత్ విమర్శలు గుప్పించారు. యూట్యూబ్ లైవ్‌లో రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై శ్రీకాంత్ ప్రశ్నలు సంధించాడు. 2027 ప్రపంచకప్‌లో రోహిత్ ఆడకూడదంటూ చెప్పుకొచ్చాడు. శ్రీకాంత్, తన కొడుకు అనిరుధ్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మపై తీవ్రంగా విరుచుకపడ్డాడు. విరాట్ కోహ్లి ఓ ఛాంపియన్ ప్లేయర్. రోహిత్ శర్మ 2027 ప్రపంచకప్ ఆడకూడదు. అతను దక్షిణాఫ్రికాలో ఆడలేదు. శ్రీకాంత్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.





## టీమిండియా మ్యాచ్‌లన్నీ లాహోర్‌లోనే!

చాంపియన్స్ ట్రోఫీ–2025 ఆడేందుకు టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్తుందా? లేదా? ఈ ప్రశ్నలకు ఇంకా సమాధానం దొరకలేదు. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) సర్వసభ్య సమావేశంలో ఈ విషయంపై స్పష్టత వస్తుందని భావించినా.. అలా జరుగలేదు. రోహిత్ సేనను పాకిస్తాన్‌కు పంపేదేలేదని బీసీసీఐ పట్టుదలగా ఉన్న విషయం తెలిసిందే. అయితే, నిబంధనల ప్రకారం మ్యాచ్‌లన్నీ తమ దేశంలోనే నిర్వహించాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఐసీసీకి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. భారత జట్టును పాకిస్తాన్‌కు తీసుకువచ్చే బాధ్యత ఐసీసీకే అప్పగించినట్లు సమాచారం. ఈ విషయం గురించి పీసీబీ వర్గాలు మాట్లాడుతూ.. "చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య దేశంగా.. తమ కర్తవ్యాలకు అనుగుణంగా పీసీబీ డ్రాఫ్ట్ షెడ్యూల్‌తో పాటు టోర్నీ ఫార్మాట్‌కు సంబంధించిన వివరాలను ఐసీసీకి సమర్పించింది. ఈ అంశాల గురించి మిగతా దేశాల




బోర్డులతో చర్చించి.. షెడ్యూల్‌ను ఖరారు చేయాల్సిన బాధ్యత ఐసీసీ మీద ఉంది. డ్రాఫ్ట్ షెడ్యూల్‌లో భాగంగా టీమిండియా మ్యాచ్‌లు అన్నీ(ఒకవేళ అర్హత సాధిస్తే సెమీ ఫైనల్, ఫైనల్‌లతో సహా) లాహోర్‌లో నిర్వహిస్తామని తెలిపింది. అంతేకాదు.. అక్కడి టాక్స్ విధానం, వేదికల ఎంపిక, టీమిండియా మ్యాచ్‌ల నిర్వహణకు ప్రభుత్వం నుంచి తీసుకోవాల్సిన అనుమతుల గురించి కూడా రాతపూర్వకంగా వివరాలు అందించింది" అని తెలిపాయి. చాంపియన్స్ ట్రోఫీ–2025లో తమ మ్యాచ్‌లకు వేదిక మార్చాలన్న బీసీసీఐ డిమాండ్‌కు ఐసీసీ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సర్వసభ్య సమావేశంలో భాగంగా టోర్నమెంట్ నిర్వహణ కోసం అయ్యే ఖర్చుకు గతంలో కంటే అదనపు మొత్తాన్ని బడ్జెట్‌లో చేర్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇండియా మ్యాచ్‌లను హైబ్రిడ్ విధానంలో పాక్ వెలుపల నిర్వహిస్తే దాని పర్యవసనాలు, అందుకు అయ్యే ఖర్చు కోసం ఈ మొత్తాన్ని పక్కనపెట్టినట్లు సమాచారం.

## గంభీర్ అందుకోనున్న వార్షిక వేతనం రూ.12 కోట్లు

టీమిండియా కొత్త కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు స్వీకరించాడు. శ్రీలంక పర్యటనతో అతని పని మొదలైంది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలో ఇదే తొలి విదేశీ పర్యటన. వీటన్నింటికీ గౌతమ్ గంభీర్ బీసీసీఐ నుంచి ఎంత డబ్బు తీసుకున్నాడనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. టీమిండియా ప్రధాన కోచ్‌గా చేరేందుకు అతను ఎంత మొత్తంలో జీతం తీసుకుంటున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు బయటికి వస్తున్నాయి. టీమిండియా ప్రధాన కోచ్‌గా గౌతం గంభీర్‌కు ఎలాంటి ప్యాకేజీ ఉంటుందో ఎట్టకేలకు తెలిసింది. బయటికి వస్తోన్న నివేదికల మేరకు గౌతమ్ గంభీర్‌పై చేసిన ఖర్చు తెలిస్తే మీరు కచ్చితంగా షాక్ అవుతారు. బీసీసీఐ నుంచి గౌతం గంభీర్ అందుకోనున్న వార్షిక వేతనం రూ.12 కోట్లు. అంటే, గంభీర్ సంవత్సరానికి రూ. 12 కోట్లు అందుకోనున్నాడు. అంటే ప్రతి నెలా రూ. 1 కోటి గౌతమ్ గంభీర్ శాలరీగా తీసుకుంటున్నాడు. నివేదికల ప్రకారం, గౌతమ్ గంభీర్ వార్షిక వేతనం రూ. 12 కోట్లు మాత్రమే కాకుండా, అతనికి ఇతర సౌకర్యాలు కూడా ఇవ్వనున్నారు. ఇటువంటి సౌకర్యాలలో ముఖ్యమైనది విదేశీ పర్యటనలలో పొందే రోజువారీ భత్యం. ఈ మొత్తం రూ. 21000లుగా ఉంటుంది. గౌతమ్ గంభీర్ జులై 22న భారత జట్టుతో కలిసి శ్రీలంక చేరుకున్నాడు. ఆగస్టు 7 వరకు అక్కడే ఉంటాడు. దీని ప్రకారం శ్రీలంక టూర్‌లో గౌతమ్ గంభీర్‌కు 16 రోజుల మొత్తం అలవెన్స్ రూ.3,36,000లు అందుకోనున్నాడు. గౌతమ్ గంభీర్ జీతం, అలవెన్సులు కాకుండా మరో రెండు సౌకర్యాలు పొందనున్నారు. వీటిలో ఒకటి బిజినెస్ క్లాస్‌లో ప్రయాణం, మరొకటి ఫైవ్ స్టార్ హోటల్‌లో బస చేసే ఏర్పాటు. ప్రస్తుతం, గంభీర్ శ్రీలంకలో ఈ సౌకర్యాలన్నింటినీ అనుభవిస్తున్నాడు. అక్కడ గంభీర్ కోచింగ్‌లో టీమ్ ఇండియా వైట్ బాల్ సిరీస్ ఆడబోతోంది.

## ఒలింపిక్స్‌కి గ్యాంగ్ రేప్ ముందు ఘటన

ఒలింపిక్స్ కోసం పారిస్ సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల్లో అట్టహాసంగా ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఇదిలా ఉంటే ప్రతిష్టాత్మక ఈ కార్యక్రమానికి ముందు ఆస్ట్రేలియాకు చెందిన మహిళపై పారిస్‌లో గ్యాంగ్ రేప్ జరగడం చర్చనీయాంశంగా మారింది. ఆమెపై ఐదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. 25 ఏళ్ల మహిళ దిక్కుతోచని స్థితిలో శనివారం పారిస్‌లోని పిగాల్లే పరిసరాల్లోని ఓ స్థానిక రెస్టారెంట్‌లోకి ప్రవేశించింది. ఆమె దుస్తులు పాక్షికంగా చిరిగిపోయి ఉన్నాయి. శుక్రవారం–శనివారం ఆమెపై గ్యాంగ్ రేప్ జరిగినట్లు పారిస్ అధికారులు ధృవీకరించారు. ఆమె స్థితిని చూసిన రెస్టారెంట్ యాజమాన్యం సాయం చేశారు. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం బిచాట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. భద్రతా అధికారులు పారిస్ ఒలింపిక్స్‌లో తీవ్రవాద దాడులు, సైబర్ అటాక్స్ వంటి వాటిని ఎదుర్కొనేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో ఈ ఘటన వెలుగులోకి రావడం ఇబ్బందికరంగా మారింది. ఆస్ట్రేలియా ఒలింపిక్ జట్టు పబ్లిక్ అఫైర్స్ అండ్ కమ్యూనికేషన్ చీఫ్ స్ట్రాత్ గోర్డాన్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియన్ అథ్లెట్లు ఈ దాడి గురించి తెలిపినట్లు వెల్లడించారు. పబ్లిక్ ప్లేసుల్లో ఉన్న సమయంలో టీమ్ కిట్ ధరించవద్దని వారికి సూచించారు. బాధితురాలికి ఆస్ట్రేలియన్ దౌత్య అధికారులు, ఫ్రెంచ్ పోలీసులు సాయం చేస్తున్నారు. ఆస్ట్రేలియన్ అథ్లెట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న అన్నా మీరెస్ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియన్ అథ్లెట్లకు భద్రతా ఉందని, వారు సురక్షితంగా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వారు ఒలింపిక్ విలేజ్ నుంచి సొంతగా బయటకు వెళ్లొద్దని, జట్టు యూనిఫాం ధరించొద్దని, సాధారణ దుస్తులు ధరించాల్సిందిగా వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై పారిస్‌లోని ఆస్ట్రేలియన్ రాయబార కార్యాలయం ఫ్రెంచ్ అధికారులతో అత్యవసర విచారణ చేస్తోంది.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).



# పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి ఎసరు..!?



-హైకోర్టులో బిగిసుకున్న అనర్హత కేసు

-142 ఆస్తులను అఫడవిట్‌లో చూపకుండా దాచిన పెద్దిరెడ్డి

-పూర్తి సాక్ష్యాధారాలతో హైకోర్టులో రామచంద్ర యాదవ్ పిటిషన్..

-మదనపల్లె రికార్డుల దహనం వెనుక కారణం ఈ కేసే..?

**2014లో పెద్ది రెడ్డి భార్య తన కంపెనీలో డైరెక్టరుగా వున్నా కూడా, హౌస్ వైఫ్ అని చూపించాడు, ఎన్నికల అఫిడవిట్లో. అప్పుడు అనర్హుడుగా ప్రకటించమని, అప్పటి పుంగునూరు టిడిపి అభ్యర్థి వెంకటరమణరాజు కోర్టుకు వెళ్లాడు. అది సుప్రీం కోర్టు వరకు చేరింది. అక్కడ తీర్పు రిజర్వులో పడింది. ఆ తరువాత అది మరుగున పడింది. బహుశా వెంకటరమణరాజుకు టికెట్ ఇవ్వకుండా అమర్నాథ్ రెడ్డి కుటుంబంలో అనీషా రెడ్డికి ఇచ్చారు. అందుకని వెంకటరమణరాజు పట్టించుకోలేదో ఏమో. తరువాత అదే అనీషా రెడ్డి గారిని వైకాపాలోకి తాజా ఎన్నికల ముందు చేర్చుకొన్నాడు పెద్దిరెడ్డి. సిగ్గూ ఎగూ లేకుండా దేనికైనా తెగించే పెద్దిరెడ్డికి అన్ని విధాలుగా సెగ మొదలైంది. పాపాల పెద్దిరెడ్డి పాపాల పుట్టలు అన్నీ పగులుతున్నాయి.**



**మదనపల్లి, సూర్య వాస్తవం:** మాజీ మంత్రి.. వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఇక ఎమ్మెల్యే పదవి కూడా కోల్పోయే ప్రమాదాల్లో పడ్డారు.. ఎన్నికల అఫడవిట్ లో ఆయన చూపని ఆస్తులను లెక్కకట్టి.. పక్కా ఆధారాలతో బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ హైకోర్టులో వేసిన పిటిషన్ విచారణ ఇప్పుడు కీలక దశలో ఉంది.. బుధవారం హైకోర్టులో ఈ కేసు విచారణకు జరిగింది.. ఇరు పక్షాల న్యాయవాదులు సహా, పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి కూడా వచ్చారు.. "పెద్దిరెడ్డి అనర్హుడిగా మారితే.. తర్వాత స్థానంలో ఉన్న చల్లా రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే అవుతారు.. ఆయన కూడా ఈ కేసులో ముఖ్యమే, ఆయనను కూడా విచారణలో భాగస్వామి చేస్తూ నోటీసులు ఇవ్వండి, ఇంప్లీడ్ చేయండి" అని హైకోర్టు ఆదేశించింది.. ఇది ఈకేసులో కీలక పరిణామం..

**ఆ 142 ఆస్తులు పూర్తిగా ఆధారాలున్నాయి..!**

ఈ పిటిషన్ వేసిన రామచంద్ర యాదవ్ పకడ్బందీగా వ్యవహరించారు.. తెరవెనుక వ్యూహాత్మకంగా పావులు కదిపారు.. అత్యంత కీలకమైన ఆధారాలు సేకరించారు. పెద్దిరెడ్డిని అనర్హుడిగా చేయాలంటే కావాల్సిన అన్ని రకాల ఆధారాలు సేకరించి, పెద్దిరెడ్డి తప్పించుకునే మరో దారి లేకుండా చేసి, కోర్టులో పిటిషన్ వేశారు. అందుకే ఎన్నికలకు సంబంధించి హైకోర్టులో ఎన్ని పిటిషన్లు దాఖలైన సీరియస్ గా తీసుకొని హైకోర్టు ఈ పిటిషన్ లో మాత్రం విషయం ఉండడంతో విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులిచ్చి, ఈరోజు ఇంప్లీడ్ కూడా ఆదేశించింది.. "పెద్దిరెడ్డి అఫడవిట్ క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆయన దాచిన ఆస్తులు చాలానే కనిపిస్తాయి. ఎవరూ ఏమి చేయలేరు, ఎవరూ అంత వరకు వెళ్ళలేరు, ఏదైనా చేసేయొచ్చు, ఎవర్నైనా మోసం చేసేయొచ్చు.. అనే ధీమాతో, మదంతో పెద్దిరెడ్డి అక్రమాస్తులను దాచి పెట్టారు.. ఈ పిటిషన్ లో మొత్తం ఆధారాలు అన్ని ఇచ్చాము, ఆస్తుల లెక్కలు, భూ రికార్డులు, వివరాలు అన్నీ ఇచ్చాము.. ఆ 142 భూ రికార్డులు పెద్దిరెడ్డి, ఆయన భార్య పేరిట ఉన్నవే.. అవేమి ఆయన అఫడవిట్ లో చూపించలేదు.. ఎప్పటికీ అన్యాయాన్ని గెలవనీయను.., అక్రమాలను సహించను, అరాచకాల్ని భరించను" అందుకే పెద్దిరెడ్డిపై అనర్హత వేటు పడినా నేను ఎమ్మెల్యే అవ్వను.. కానీ అక్కడ న్యాయం గెలవడం ముఖ్యం, అక్రమార్కుడు ఓటమి ముఖ్యం, పెద్దిరెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగానే కాదు, అసలు రాజకీయాల్లోనే ఉండకూడదు" అందుకే నా పోరాటం అని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు..

**మదనపల్లె రికార్డుల దహనంకి, దీనికి లింకు..!**

ఈ కేసుని పూర్తిగా పరిశీలిస్తే దీనిలో పేర్కొన్న 142 అక్రమాస్తుల వివరాలు మదనపల్లె సబ్ కలెక్టరేట్ పరిధిలోనే ఉన్నాయి.. కోర్టు విషయాన్నీ సీరియస్ గా తీసుకోవడం, ఎన్నికల అధికారి కూడా కోర్టుకి వెళ్లి సమాధానం చెప్పుకోవడంతో కేసులో సీరియస్ అంశం, సంచలన అంశం బయటకు వచ్చే అవకాశం కనిపిస్తుంది.. అందుకే




ఈ పిటిషన్ దాఖలైనప్పటి నుండి తప్పించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్న పెద్దిరెడ్డి, చివరికి వేరే దారి లేక, చట్టానికి దొరకకుండా ఉండేందుకు, ఆధారాలు దొరకకుండా ఉండేందుకు మదనపల్లె సబ్ కలక్టరేట్ లోని రికార్డులను తగలబెట్టించారు అనేది అనుమానించాల్సిన విషయమే.. ఈ కేసులో, ఈ లింకులో మొత్తం తలదూర్చి కూపీలాగితే కొని సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం కనిపిస్తుంది.





E-COURTS
HIGH COURTS OF INDIA

High Court of Andhra Pradesh

Back

Principal Bench at Andhra Pradesh

Case Details

| | |
|---|---|
| Case Type | : EP |
| Filing Number | : 22406/2024 Filing Date: 04-07-2024 |
| Registration Number | : 3/2024 Registration Date: 18-07-2024 |
| **CNR Number** | **: APHC01-028341-2024** |

Case Status

| | |
|---|---|
| First Hearing Date | : |
| Next Hearing Date | : 24th July 2024 |
| Stage of Case | : FOR ADMISSION |
| Coram | : 3367V SRINIVAS |
| Bench | : Single Bench |
| State | : ANDHRAPRADESH |
| District | : CHITTOOR |
| Judicial | : OS Section |
| Causelist Name | : DAILY LIST |
| Not Before Me | : |

Petitioner and Advocate

1) MR BODE RAMACHANDRA YADAV

Advocate- UMESH CHANDRA P V G

Respondent and Advocate

1) RETURNING OFFICER

Subordinate Court Information

| | |
|---|---|
| Court Number and Name | : --- |
| Case Number and Year | : 0 |
| Case Decision Date : | : -- |
| state | : |
| District | : |

IA Details

| IA Number | Party | Date of Filing | Next Date | IA Status |
|---|---|---|---|---|
| IA/1/2024 **Classification :** Direction Petition | MR BODE RAMACHANDRA YADAV | 18-07-2024 | -- | Pending |
| IA/2/2024 **Classification :** Direction Petition | MR BODE RAMACHANDRA YADAV | 18-07-2024 | -- | Pending |

History of Case Hearing

| Cause List Type | Judge | Business On Date | Hearing Date | Purpose of hearing |
|---|---|---|---|---|
| DAILY LIST | V SRINIVAS | | 24-07-2024 | FOR ADMISSION |

Orders

| Order Number | Order on | Judge | Order Date | Order Details |
|---|---|---|---|---|
| 1 | EP/3/2024 | V SRINIVAS | 24-07-2024 | View |

OBJECTION

| Sr.No. | Scrutiny Date | OBJECTION | Compliance Date | Receipt Date |
|---|---|---|---|---|
| 1 | 18-07-2024 | All Objections are Complied | -- | -- |
| 2 | 18-07-2024 | All Objections are Complied | -- | -- |

Back



## మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో

# అగ్ని ప్రమాదంపై కొనసాగిన దర్యాప్తు

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి.సిసోడియా**

**-ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం**

**- కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**మదనపల్లె సూర్య వాస్తవం :**అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం పై మూడవరోజు దర్యాప్తు జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌లు బుధవారం మదనపల్లి సబ్‌డివిజన్‌కు సంబంధించి సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, మదనపల్లి సబ్ కలెక్టర్‌లు మదనపల్లి మండలం వెంకటప్ప కోట గ్రామంలో మ్యాపింగ్ చూసి సర్వే రాళ్లను పరిశీలించారు. అనంతరం మదనపల్లి మండలం వెంకటప్పకోట, చిన్న తిప్ప సముద్రం ఒకటిలో గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి ఎఫ్ ఎల్ ఆర్ రిజిస్టర్, అడంగల్, ఆర్ఓఆర్ 1(బి), 10(1) డిజిటల్ సర్వీస్ లకు సంబంధించిన రికార్డులను ఎలా నమోదు చేస్తున్నారని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా జరుగుతొందని ఇంచార్జీ సబ్ రిజిస్టర్‌ను రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలోమదనపల్లి తాహాసిల్దార్ రమాదేవి, సర్వేయర్లు, విఆర్ఓలు, డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు- అండగా ఉంటా

**- ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమానం**

**- మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**



**చెన్నూరు, సూర్య వాస్తవం :**కార్యకర్తలు, నాయకులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యులేనని అందరికీ అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, ఆయన మంగళవారం చెన్నూరు లోని మైనార్టీ నాయకులు అబ్దుల్ రబ్ నివాసంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశం ఆయన పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కక్ష సాధింపుకు పాల్పడడమే కాకుండా, రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులే లక్ష్యంగా ఆస్తి నష్టం తోపాటు ప్రాణాలు సైతం తీస్తున్నారని అధికారం శాశ్వతం కాదని, కక్ష సాధింపు మానుకొని అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన టిడిపి తీరుపై మండిపడ్డారు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ఏదైనా సమస్య వచ్చిందంటే తక్షణమే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని, మనోధైర్యం కోల్పోవద్దని ఆయన కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, నాయకులు కార్యకర్తలు అందరూ కలసి సమన్వయంగా ఏ సమస్యనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు, చెన్నూరు టౌన్, అలాగే మండల కార్యకర్తలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది, ప్రతి సమస్యను ఆయన సావధానంగా విని, ప్రతి కార్యకర్త సమస్యకు పరిష్కార మార్గం అయ్యేవిధంగా ఆయన వారితో సంభాషించడం జరిగింది, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలను పలకరించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది, ఆయన కార్యకర్తలకు, నాయకులకు నేనున్నాను అంటూ భరోసా ఇవ్వడంతో, కార్యకర్తలు నాయకులు ఆయనకు తమ సమస్యలను చెప్పుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఆర్ వి ఎస్ ఆర్, ముదిరెడ్డి రవిరెడ్డి, ఎర్ర సాని మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మైనార్టీ నాయకులు, అన్వర్ భాష, అబ్దుల్ రబ్, వారిస్, మునీర్ అహ్మద్, జుమన్, హస్రత్, సాదిక్ అలీ, వైయస్సార్ సిపి మహిళా నాయకురాలు భాగ్యమ్మ, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో నవ వధువు అనుమానాస్పద మృతి



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె సమీపంలోని బాబుకాలనీ, వెంకటేశ్వర పురంలో నవ వధువు అనుమానస్పద స్థితిలో మృతి చెందడం బుధవారం కలకలం రేపుతోంది. మదనపల్లె తాలూకా ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. వెంకటేశ్వరపురంలో ఉంటున్న శ్రీనివాసులు, ఉష దంపతుల కుమారుడు మణికంఠ, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రామ్‌నగర్‌కు చెందిన వెంకటరమణ, లక్ష్మీదేవిల కుమార్తె సాయిప్రియ (20)లు ఆరు నెలలక్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లయినప్పటి నుంచి గొడవలు జరుగుతున్నా సర్దుకుపోతూ కాపురం చేస్తూనే వచ్చింది సాయిప్రియ. భర్త మణికంఠ దురవ్యసనాలకు బానిసైనప్పటికీ ప్రేమ వివాహం కావడంతో పుట్టింటికి వెళ్లలేక లోలోపలే మదనపడుతూ కష్టమైన కాపురాన్ని నెట్టొకొచ్చింది. మంగళవారం అర్ధరాత్రి భర్త కొట్టడంతో చనిపోయిందని అనుమానాలు ఉన్నాయని మృతురాలి తల్లి, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కమ్మికి ఉరేసు కున్నట్లు చిత్రీకరించి, మృత దేహం మెడకు చీరచుట్టారని, నా కూతురిని చంపేశారంటూ మృతురాలి తల్లి లక్ష్మీదేవి కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఘటన సమాచారం అందుకున్న మదనపల్లె తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు మృతిరాలి తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.




పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
Interlocking Pavers
ఇట్లు మీ....
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111